www.vishalabharati.com
epaper:vishalabharati.com

# విశాల భారతి
తెలుగు దిన పత్రిక

శుక్రవారం, హైదరాబాద్
26.01.2024
సంపుటి:2 సంచిక:97




పాఠకులకు, ప్రకటన కర్తలకు, శ్రేయోభిలాషులకు
గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు

## టీఎస్‌పీఎస్సీకి కొత్త బాస్

- నూతన ఛైర్మన్‌గా మాజీ డీజీపీ మహేందర్‌రెడ్డి
- నియమిస్తూ గవర్నర్‌కు ప్రభుత్వం ప్రతిపాదన
- గవర్నర్ తమిళిసై సౌందర రాజన్ ఆమోదం



**విశాలభారతి,హైదరాబాద్:** టీఎస్‌పీఎస్సీ ఛైర్మన్‌గా మాజీ డీజీపీ మహేందర్‌రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు ఆయణ్ను నియమిస్తూ చేసిన ప్రభుత్వ ప్రతిపాదనకు గవర్నర్ తమిళిసై సౌందర రాజన్ ఆమోదం తెలిపారు. గతేడాది జరిగిన పేపర్ లీకేజీ ఘటనకు సంబంధించి ఇటీవల మాజీ ఛైర్మన్ జనార్ధన్ రెడ్డి, సభ్యులు రాజీనామా చేసిన విషయం తెలిసిందే. న్యాయ సలహా అనంతరం గవర్నర్, కమిషన్ సభ్యుల రాజీనామాలను ఆమోదించింది. టీఎస్‌పీఎస్సీ ప్రక్షాళనలో భాగంగా కొత్త బోర్డుని నియమించాలని సర్కారు

..మిగతా 2 లో



## కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే బలం



- కలిసికట్టుగా పనిచేస్తేనే ఎంపీలు గెలుస్తాం
- తెలంగాణలో కాంగ్రెస్‌గెలుపు దేశవ్యాప్తం చేద్దాం
- దేశంలో ఈడీ, సీబీఐ దాడులు జరిగే అవకాశం
- ప్రజాస్వామ్యాన్ని కాపాడడంలో ముందుండాలి
- దేవుడి పేరుతో మోసం చేయడంలో మోడీ దిట్ట
- అబద్ధాల మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దు
- బూత్‌లెవల్‌ఏజెంట్ల మీటింగ్‌లో ఏఐసీసీ చీఫ్ ఖర్గే

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:** బూత్ లెవల్‌నుంచి రాష్ట్ర స్థాయి వరకు కాంగ్రెస్‌పార్టీ లీడర్లు, కార్యకర్తలు అందరూ కలిసి పనిచేస్తేనే లోక్‌సభ ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధిస్తామని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అన్నారు. గురువారం హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో ఏర్పాటు చేసిన బూత్‌స్థాయి కన్వీనర్ల సదస్సుకు ఆయన హాజరై ప్రసంగించారు. రెండు నెలల్లో లోక్‌సభ ఎన్నికలు జరగనుండడంతో విజయం కోసం అంతా కలిసి పనిచేయాలని కోరారు. తెలంగాణలో పార్టీ క్యాడర్, రాహుల్ గాంధీ దిశానిర్దేశం వల్ల అధికారంలో కి వచ్చామని, ఇక్కడ బీఎల్‌ఏలు కష్టపడి ఎలాంటి ఫలితాలు తెచ్చారో.. దేశంలో కూడా అలాంటి ఫలితాలు పునరావృతం చేసేందుకు కృషి చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీకి బూత్ స్థాయి కార్యకర్తలే బలమని, కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈడీ, సీబీఐ దాడులు జరిగే అవకాశముందని, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడానికి కృషి చేయాలన్నారు.

"దేశంలో నిరుద్యోగం, ద్రవ్యోల్బణం పెరిగిపోయింది. ప్రధాని మోదీ గతంలో ఎన్నో హామీలు ఇచ్చారు. నల్లధనం తీసుకొచ్చి ప్రతి ఒక్కరి బ్యాంకు ఖాతాలో రూ.15లక్షల చొప్పున వేస్తామని చెప్పారు. కానీ, ఆ హామీని మర్చిపోయారు. తెలంగాణలో ఆరు గ్యారంటీల్లో రెండింటిని అమలు చేశాం. త్వరలోనే మరో రెండు అమలు చేస్తాం. తెలంగాణ ప్రభుత్వ పనితీరు దేశానికి ఆదర్శం

..మిగతా 2 లో

## ఢిల్లీ నుంచే తెలంగాణ పరిపాలన

- రైతు భరోసా ప్రారంభించామని సీఎం అబద్ధాలు
- 45 రోజుల్లో రేవంత్ సాధించింది ఢిల్లీ పర్యటనలు మాత్రమే
- కొత్త క్యాంపు కార్యాలయం ఎందుకో ప్రజలకు చెప్పాలి
- ఫిబ్రవరి 17న తెలంగాణ భవన్‌కు కేసీఆర్
- అదే రోజు ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం
- బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- మీడియాతో చిట్ చాట్‌లో కీలక వ్యాఖ్యలు

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:** రాష్ట్రంలో రైతు భరోసా ప్రారంభించామని సీఎం రేవంత్ రెడ్డి అబద్ధాలు చెప్పారని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. అబద్ధాలు చెప్పినందుకు సీఎం రేవంత్ రైతులకు క్షమాపణ చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. మీడియాతో చిట్ చాట్ సందర్భంగా కేటీఆర్ ఈ వ్యాఖ్యలు చేశారు. సీఎం రేవంత్ దావోస్ వెళ్లి ప్రపంచ వేదిక పైన పచ్చి అబద్ధాలు చెప్పారని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుబంధు అడిగితే చెప్పుతో కొడుతామని మంత్రులు అంటున్నారు. లేని రైతు భరోసా గురించి మాట్లాడడం ప్రజలను తప్పుదోవ పట్టించడమే. రేవంత్ రెడ్డి 45 రోజుల్లో సాధించింది ఢిల్లీ పర్యటనలు మాత్రమే. తెలంగాణ పరిపాలన ఢిల్లీ నుంచి జరుగుతుంది. సీఎంకు కొత్త క్యాంపు కార్యాలయం ఎందుకో ప్రజలకు చెప్పాలి. ప్రభుత్వాన్ని రాజకీయ పునరావాస కేంద్రంగా మార్చారు. కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలు అమలు చేసేలా వెంటపడుతాం అని కేటీఆర్ స్పష్టం చేశారు.ఎంపీ స్థానాల వారిగా నిర్వహించిన సమావేశాలు విజయవంతం అయ్యాయని కేటీఆర్ తెలిపారు. పార్లమెంట్ నియోజకవర్గాల సన్నాహక సమావేశాల్లో కార్యకర్తలు మంచి ఫీడ్ బ్యాక్ ఇచ్చారు. త్వరలో 30 వేల మంది సోషల్ మీడియా కార్యకర్తలతో సమావేశాలు నిర్వహిస్తాం. స్వల్ప ఓట్ల తేడాతో 14 అసెంబ్లీ స్థానాలను కోల్పోయాం. కాంగ్రెస్ ప్రభుత్వంపై స్వల్ప కాలంలోనే తీవ్ర వ్యతిరేకత వచ్చింది. కాంగ్రెస్ చెప్పిన మాటలను ప్రతిపక్షంగా గుర్తు

..మిగతా 2 లో




## గవర్నర్ కోటా ఎమ్మెల్సీలు ఫైనల్

- ఎమ్మెల్సీలుగా ప్రొఫెసర్‌కోదండరాం, మీర్ అమీర్ అలీఖాన్
- ప్రభుత్వ ప్రతిపాదనలకు ఆమోద ముద్ర వేసిన గవర్నర్
- కోదండరాంకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్

2 లో




## త్వరలో వచ్చేది ఇండస్ట్రీ ఫ్రెండ్లీ పాలసీ

- పారిశ్రామిక రంగంలోనూ మార్పులు వస్తాయి
- పరిశ్రమలకు మళ్లీ నూతనోత్తేజాన్ని తీసుకొస్తాం
- ప్రజలు కోరుకున్న మార్పును తెచ్చి చూపిస్తాం
- అందరి సలహాలతో ఎంఎస్ఎంఈలకు తోడ్పాటు
- పారిశ్రామికవేత్తలతో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ముఖాముఖి

2 లో

## మూడేళ్ల కాలంగా పదివేల కోట్ల బిల్లులు పెండింగ్

- గత ప్రభుత్వం తీరుతో కాంట్రాక్టర్లకు తీరని నష్టం
- కొత్త ప్రభుత్వం చొరవ తీసుకొని సహకరించాలి
- ఈనెల 27 నుంచి ఆలిండియా బిల్డర్స్ కన్వెన్షన్
- వెల్లడించిన బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా




**విశాలభారతి, హైదరాబాద్ :** పదేళ్ల కాలంగా తెలంగాణ వ్యాప్తంగా వేల కోట్ల బిల్లులు ప్రభుత్వం నుంచి కాంట్రాక్టర్లకు రావాలని, నిర్దిష్టమైన విధివిధానాలు లేక ఈ రంగం తీవ్రంగా నష్టపోయిందనీ బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు ఎస్ఎన్ రెడ్డి అన్నారు. గురువారం న్యాక్ క్యాంపస్‌లో బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జరిగే 31వ ఆలిండియా బిల్డర్స్ కన్వెన్షన్ వివరాలను వెల్లడించారు. మూడ్రోజుల పాటు జరిగే ఈ సదస్సులో నిర్మాణ రంగం, కాంట్రాక్ట్ విధానాలు, నిర్మాణ రంగంలో అందుబాటులోకి వచ్చిన సాంకేతికతపై సుదీర్ఘంగా చర్చించనున్నట్లుగా వెల్లడించారు. ఈ సందర్భంగా ఆలిండియా బిల్డర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్.ఎన్ రెడ్డి మాట్లాడుతూ.. అసోసియేషన్ తరపున వివిధ రాష్ట్రాలలో పర్యటించి కాంట్రాక్టర్ల సమస్యలను అధ్యయనం చేశానని తెలిపారు. టెండర్లు, కాంట్రాక్టర్ల బిల్లుల చెల్లింపుల విషయంలో ఒక నిర్దిష్టమైన విధానం తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఏకరూప విధానం లేకపోవడమే కాంట్రాక్టర్ల సమస్యలకు మూలకారణం అవుతున్నదన్నారు. ప్రభుత్వానికి సంబంధించిన కాంట్రాక్టులు పొందడం విషయంలో సానుకూల పరిస్థితులు లేకపోవడం, అప్పగించిన కాంట్రాక్టు పనులు పూర్తి చేసిన బిల్లుల చెల్లింపులో తీవ్ర జాప్యం జరుగుతుందన్నారు. దీంతో కాంట్రాక్టర్లు ఆర్థికంగా కుంగిపోతున్నారని వివరించారు. ఈ రకమైన సమస్యలను మిగిలిన రాష్ట్రాల కంటె గత పదేళ్ళ కాలంలో మన తెలంగాణ రాష్ట్రంలోనే ఎక్కువగా ఎదుర్కోంటూ వస్తున్నామని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన పరిస్థితులు చాలా విచారకరంగా ఉన్నాయని, తమ సమస్యలను

..మిగతా 2 లో





## పద్మ శ్రీ అవార్డులు ప్రకటించిన కేంద్రం

- ముగ్గురు తెలుగువాళ్లకి దక్కిన గౌరవం
- తెలంగాణ నుంచి ఇద్దరు.. ఏపీ నుంచి ఒకరు
- యక్షగానం, బుర్రవీణ, హరికథ కళాకారులకు..

..మిగతా 2 లో




# త్వరలో వచ్చేది ఇండస్ట్రీ ఫ్రెండ్లీ పాలసీ

**విశాలభారతి, హైదరాబాద్ :**

రాష్ట్రంలో ప్రజలు కోరుకున్నట్లుగా మార్పున తీసుకొస్తామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. త్వరలో కొత్త పారిశ్రామిక పాలసీనీ తీసుకొస్తామని, దీనికి అందరి సలహాలు సూచనలు పరిగణనలోకి తీసుకొని ప్రకటిస్తామన్నారు. బుధవారం ఎఫ్టీసీసీఐ, ఫిక్కి, సీఏఏ, ఎఫ్టీఎస్ఏసీ, డిక్కి సంస్థల ప్రతినిధులు, ఇతర ప్రముఖ వ్యక్తులతో శ్రీధర్ బాబు ముఖాముఖి సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... ప్రజలు మార్పు కోరారని, మార్పు తీసుకొచ్చి చూపిస్తామని, పరిశ్రమ రంగంలోనూ మార్పు వస్తుందని మంత్రి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అనేక విధానపరమైన మార్పులు తీసుకొచ్చాయని, కాంగ్రెస్ హయాంలో అనేక పరిశ్రమలు ఏర్పడడమే కాకుండా ప్రభుత్వ రంగ సంస్థలను కూడా ఏర్పాటు చేసి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెంచిందని వివరించారు. బీహెచ్ఈఎల్, డీఆర్డీఎల్, డీఎల్ఆర్ఐ, మిథాని వంటి సంస్థలను స్థాపించి లక్షలాది మందికి ఉద్యోగాలు కల్పించిందన్నారు.

తాము 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను కల్పిస్తామని ఎన్నికల మెనిఫెస్టోలో పేర్కొన్నామని, ఆ మేరకు హామీని అమలు చేస్తామని స్పష్టం చేశారు. అయినప్పటికీ పారిశ్రామిక రంగాన్ని మరింత అభివృద్ధి చేస్తూ మరిన్ని లక్షల మందికి ఉద్యోగాలు లభించేలా కృషి చేస్తామని, అందుకు పారిశ్రామిక వర్గాలు చొరువ తీసుకోవాలని కోరారు. రాష్ట్రంలో యువ పారిశ్రామికవేత్తలని తయారు చేసే దిశగా ముందుకెళ్తామని, ప్లాన్ 2050 గురించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చాలా స్పష్టంగా చెప్పారని గుర్తు చేశారు. రాష్ట్రానికి, యువతకు మేలు చేసేలా అన్నీ ప్రయత్నాలు చేస్తామని వాటిని 100 శాతం అన్ని అమలు చేసి చూపిస్తామన్నారు. ఆరు గ్యారంటీ లు సైతం అమలు చేసి చూపిస్తామని తేల్చిచెప్పారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పలా చేసిందని విమర్శించారు. తమకు రాజకీయం చేయడం అలవాటు లేదని, రాష్ట్రాన్ని ఎలా బాగు చెయ్యాలనే ఆలోచన, తపనతో ప్రతి క్షణం పని చేస్తున్నామని స్పష్టం చేశారు. 1991 లో ఈ దేశం అప్పటి ప్రధాని పీవీ నరసింహా రావు నేతృత్వంలో కీలక మలుపు తిరిగిందన్నారు. పీవీ ప్రధానిగా, మన్మోహన్ సింగ్ ఆర్థిక మంత్రిగా విప్లవాత్మమైన నిర్ణయాలు తీసుకోవడం ద్వారా వాళ్లు దేశాన్ని ముందుకు తీసుకువచ్చారని కొనియాడారు. పారిశ్రామికంగా హైదరాబాద్ ఈ ప్రపంచానికి కోవిడ్ వాక్సిన్ ఇచ్చేలా అభివృద్ధి చెందిందని, బయటి దేశాలు ముఖ్యంగా అభివృద్ధి చెందిన దేశాలు సైతం హైదరాబాద్ ను ఫార్మా ఇండస్ట్రీ హబ్ గా గుర్తిస్తున్నాయని చెప్పారు. హైదరాబాద్ లో మిస్సైల్ తయారై .. ఇజ్రాయిల్ కి ఎగుమతి అవుతోందంటే పారిశ్రామిక రంగం ఏ స్థాయిలో అభివృద్ధి చెందిందనేది తెలిసిపోతుందన్నారు.

**ఆదాని పేరిట విమర్శలు....**

అదాని కంపెనీ వ్యవహారంలో కొంతమంది కావాలని కాంగ్రెస్ ని టార్గెట్ చేస్తున్నారని మండిపడ్డారు. అన్ని వర్గాల పారిశ్రామిక వేత్తలకు అవకాశం రావాలన్నది కాంగ్రెస్ పార్టీ ఉద్దేశమని, తమ నాయకుడు రాహుల్ గాంధీ ఆదానీని వ్యతిరేకించారు కానీ అభివృద్ధిని కాదని స్పష్టం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో అదానీ పెట్టుబడులు ఉన్నాయని, వాళ్ళతో పాటు అనేక కంపెనీలు ఉన్నాయని, రాష్ట్ర అభివృద్ధిపైనే తమ ఆలోచన ఉంటుంది కానీ వేరే కాదని అన్నారు.

**నూతన పారిశ్రామిక విధానం...**

కరోనా వల్ల ఎంఎస్ఎంఈ పరిశ్రమలు చాలా ఇబ్బందిపడ్డాయని, కానీ అప్పటి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సాయం అందించలేకపోయాయని విమర్శించారు. తమ ప్రభుత్వం అందరి అభిప్రాయాలు తీసుకున్న తర్వాత చిన్న మధ్య తరగతి పరిశ్రమలకు మంచి తోడ్పాటు అందించేలా ముందుకు వెళ్తుందని భరోసా ఇచ్చారు. పారిశ్రామిక కారిడార్ విషయంలోనూ సలహాలు, సూచనలు స్వీకరిస్తామని చెప్పారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. చైనాకు మించి మనం కూడా అన్ని ప్రాంతాల్లో పరిశ్రమలు ఏర్పాటు చేసి అభివృద్ధి చేసుకోవచ్చిన అభిప్రాయపడ్డారు. పరిశ్రమలకు మళ్లీ నూతనోత్తేజాన్ని తీసుకురాబోతున్నా మని ప్రకటించారు. అర్బన్ క్లస్టర్ .. రీజనల్ క్లస్టర్ .. సెమీ అర్బన్ క్లస్టర్ .. ఇలా మూడు పద్ధతుల్లో పరిశ్రమల స్థాపనను ప్రోత్సహించబోతున్నామని వివరించారు. డ్రైపోర్ట్ విషయంలో కూడా త్వరలో కీలక నిర్ణయం తీసుకోనున్నట్లు మంత్రి స్పష్టం చేశారు. నల్గొండతో పాటు కనెక్ట్ టూ ఓల్డ్ ముంబై హైవే ప్రాంతాలను పరిశీలిస్తున్నామని వెల్లడించారు.

**55 కిమీ మేర మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్...**

55 కిలోమీటర్ల మేర మూసీ నది రివర్ ఫ్రంట్ అభివృద్ధి బాధ్యతలను హైదరాబాద్ మెట్రోపాలిటెన్ డెవలప్మెంట్ అథారిటీకి అప్పగించామని తెలిపారు. ప్రతిపాదిత రివర్ ఫ్రంట్ లో అమ్యూజ్ మెంట్ పార్కులు, జతపాతాలు, వాటర్ స్పోర్ట్స్, వీధి విక్రేత స్థలాలు, వ్యాపార కేంద్రాల వంటి వాటితో పాటు ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్య పద్ధతిలో షాపింగ్ మాల్స్ కూడా వస్తాయని వివరించారు. ప్రముఖ పర్యాటక గమ్యస్థానంగా తీర్చిద్దాలన్న లక్ష్యంతో మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధిని చేపడుతున్నామని వివరించారు. దీని వల్ల స్థానికులతో పాటు పర్యాటకులకు కూడా ప్రయోజనకరంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు. మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టు వల్ల టూరిజం, ఎంటర్టైన్మెంట్, హాస్పిటాలిటీ రంగాల్లో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు గణనీయంగా పెరుగుతాయని స్పష్టం చేశారు. సంబంధిత రంగాల్లో యువతకు నైపుణ్యాల్లో శిక్షణ ఇవ్వడానికి పలు సంస్థలతో భాగస్వామ్యం కుదుర్చుకునే దిశగా వెళ్తున్నామని చెప్పారు. సమ్మిట్ లో రాష్ట్ర మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి దాన కిషోర్, సీఐఐ తెలంగాణ చైర్మన్ సీ శేఖర్ రెడ్డి, వైస్ చైర్మన్ సాయి డీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీ నుంచే తెలంగాణ పరిపాలన

**మొదటిపేజీ తరువాయి**

చేస్తున్నాం. కేసీఆర్‌పై కుట్ర పన్నేందుకు 2 జాతీయ పార్టీలు ఏకమయ్యాయి. అందులో భాగంగానే ఆదానీతో రేవంత్ రెడ్డి జత కట్టారు. ఆదానీ సంస్థలతో ఇప్పుడు ఎలా ఒప్పందాలు చేసుకున్నారు..? అని కేటీఆర్ ప్రశ్నించారు. దుబాయ్ జైల్లో మగ్గుతున్న నలుగురు సిరిసిల్ల వాసులు త్వరలో విడుదలవుతారని కేటీఆర్ తెలిపారు. 2009 నుంచి వారి విడుదల కోసం ప్రయత్నిస్తున్నాను. 17 ఏండ్ల తర్వాత నలుగురు సిరిసిల్ల వాసులు రాష్ట్రానికి వస్తున్నారని చెప్పారు.

అనారోగ్యం కారణంగా ఇప్పటి వరకు కేసీఆర్ ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేయలేదు. ఆయన ఎప్పుడు ప్రమాణస్వీకారం చేస్తారనే దానిపై ఆయన కేటీఆర్ స్పష్టత నిచ్చారు. ఈరోజు (గురువారం) మీడియాతో నిర్వహించిన చిట్ చాట్ లో ఈ విషయంపై మాట్లాడుతూ.. త్వరలోనే కేసీఆర్ ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేస్తారని తెలిపారు. అందుకోసం మంచి ముహూర్తం చూసి తేదీ నిర్ణయిస్తారని వెల్లడించారు. త్వరలో కేసీఆర్ ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకార తేదీ ఉంటుందని ప్రకటించారు. అలాగే ఫిబ్రవరి 17న తన బర్త్ డే రోజున కేసీఆర్ తెలంగాణ భవన్‌కు వస్తారని కేటీఆర్ వెల్లడించారు.

# టీఎస్‌పీఎస్సీకి కొత్త బాస్

**మొదటిపేజీ తరువాయి**

నిర్ణయించింది. తాజాగా టీఎస్‌పీఎస్సీ కొత్త ఛైర్మన్గా మాజీ డీజీపీ మహేందర్ రెడ్డి పేరును ప్రతిపాదిస్తూ రాష్ట్ర ప్రభుత్వం గవర్నర్‌కి ప్రతిపాదన పంపింది. ఆ ప్రతిపాదనకు గవర్నర్ ఆమోద ముద్ర వేశారు. గతంలో వరుస ప్రశ్నాపత్రాల లీకేజీతో టీఎస్‌పీఎస్సీ బోర్డుపై విమర్శలు వెల్లువెత్తాయి. ఉద్యోగ నియామకాలలో బోర్డు విఫలమైందంటూ నిరుద్యోగుల నుంచి తీవ్ర స్థాయిలో వ్యతిరేకత వెల్లడైంది. దీంతో కాంగ్రెస్ నేతలు తాము అధికారంలోకి రాగానే టీఎస్‌పీఎస్సీ ప్రక్షాళన చేస్తామని హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో బోర్డును ప్రక్షాళన చేసి పరీక్షలను పారదర్శకంగా, కట్టుదిట్టంగా నిర్వహించాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించారు. దీంతో ఛైర్మన్ బాధ్యతలను విశ్రాంత ఐపీఎస్‌కు అప్పగించాలని నిర్ణయించారు. అయితే టీఎస్‌పీఎస్సీ అధికారులు రాజీనామా చేయడంతో నూతన సభ్యుల నియామకం కోసం ప్రభుత్వం దరఖాస్తులు ఆహ్వానించింది. ఛైర్మన్ పదవి కోసం 50మంది, సభ్యుల కోసం 321 మంది దరఖాస్తు చేసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎ.శాంతికుమారి, న్యాయశాఖ కార్యదర్శి తిరుపతి, సాధారణ పరిపాలన శాఖ( సర్వీసెస్) కార్యదర్శి నిర్మలతో కూడిన స్క్రీనింగ్ కమిటీ సమావేశమైంది.టీఎస్‌పీఎస్సీ ఛైర్మన్ పదవి కోసం సమావేశమైన స్క్రీనింగ్ కమిటీ మహేందర్ రెడ్డితో పాటు, ఓ విశ్రాంత ఐపీఎస్ అధికారి, రెండు నెలల్లో పదవీ విరమణ చేయనున్న మరో ఐపీఎస్ అధికారి పేర్లతో తుది జాబితాను ఎంపిక చేసింది. వీరిలో మహేందర్ రెడ్డి ఒక్కరే తెలంగాణకు చెందినవారు కావడంతో ఆయన నియమాకానికే ఎక్కువగా మొగ్గు చూపారు. గవర్నర్‌కు ప్రతిపాదనను పంపగా ఆమోదం తెలపారు.

# కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే బలం

**మొదటిపేజీ తరువాయి**

కావాలి. మోదీకి రైతుల బాధలు, కష్టాలు తెలియవు. ఆయన సమస్యలు పరిష్కరించరు.. పక్కదారి పట్టిస్తారు. పాకిస్థాన్, చైనా, దేవుడి పేరు చెప్పి రాజకీయాలు చేస్తున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ బలంగా ఉంది. అందుకే బీఆర్ఎస్, బీజేపీని ఓడించాం. రేవంత్‌రెడ్డి నేతృత్వంలో పార్టీ అధికారంలోకి వచ్చింది. ఇక్కడ ప్రభుత్వ పనితీరు, రేవంత్ రెడ్డి పనితీరు ఆదర్శంగా ఉంది. ప్రజలకు న్యాయం చేయడం కోసమే రాహుల్ గాంధీ న్యాయ్ యాత్ర చేస్తున్నారు. మోదీ మాటలు నమ్మి ప్రజలు మరోసారి మోసపోవద్దు. దేశాన్ని అప్పుల్లో ముంచారు. ప్రభుత్వ ఖర్చుతో ఆయన ప్రచారం చేసుకుంటున్నారు. పదేండ్ల బీజేపీ పాలనలో వ్యవస్థలను నిర్వీర్యం చేశారు. మణిపూర్‌అగ్నిగుండంలా మారి వేలాది మంది చనిపోతే ఒక్కసారి కూడా ప్రధాని అక్కడికి వెళ్లలేదు. మోదీ, బీజేపీ ఎప్పుడూ ఎన్నికల్లో గెలిచే కుట్రలే చేస్తారు'' అని విమర్శించారు.

'మోదీ ప్రజాస్వామ్యాన్ని బలపరుస్తున్నామంటూ.. బలహీన పరుస్తున్నారు. పార్లమెంట్ లో ఎంపీ లు మాట్లాడితే సస్పెండ్ చేస్తారూ.. ఇటీవల 146 ఎంపీలను సస్పెండ్ చేశారు. మోడీ పదేండ్లుగా అన్ని సంస్థలను నాశనం చేశారు. మోడీ కుట్రలను బహిర్గతం చేయాలి. నెహ్రూ గొప్ప దార్శనికుడు. ఆయన అనేక ప్రాజెక్టులు కట్టారు.. పరిశ్రమలు కట్టారు.. ఆయన "ప్రాజెక్టు లను ఆధునిక దేవాలయాలు'' అని 1958 లో అన్నారు. ఇటీవల మోడీ అయోధ్యలో ఒక్కరే గర్భ గుడిలో పూజలు చేశారు. అద్వానీ, మనోహర్ జోషిలను రానియ్యలేదు. దేశంలో దేవుడు ప్రతి ఇంట్లో ఉన్నాడు. కానీ మోడీ దేవుడు తమ దగ్గరే ఉన్నట్టు ప్రచారం చేసుకుంటాడు. ఆకలి అయినవాడికి అన్నం



పెట్టాలి.. ఉపాధి లేని వారికి ఉద్యోగం ఇవ్వాలి..కానీ మోడీ ఎన్నికల రాజకీయాలు, ప్రచారం తోనే కాలం గడుపుతున్నారు' అని మల్లికార్జున ఖర్గే ఎద్దేవా చేశారు. కేసీ వేణుగోపాల్, దీపాదాస్ మున్షి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పలువురు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

**బిల్లా రంగాలను తెలంగాణ బార్డర్‌దాటిస్తం..**
**– సీఎం రేవంత్‌రెడ్డి**

'దేశం కోసం గాంధీ కుటుంబం ఎన్నో త్యాగాలు చేశారు. ఎమ్మెల్యే గానో, ఎంపీగానో ఎన్నికై 6 నెలలు కాక ముందే మంత్రి, కేంద్ర మంత్రి కావాలని అడిగే ఈ రోజుల్లో రాహుల్ గాంధీ ఏనాడూ ప్రధాని చేయాలని అడగలేదు. స్వాతంత్ర్య పోరాటంలో బీజేపీ పాత్ర ఏమిటో ప్రస్తుత బీజేపీ నాయకులు చెప్పాలి. తెలంగాణ ఇచ్చిన గాంధీ పార్టీనీ మనం పార్లమెంట్ ఎన్నికల్లో గెలిపించాలి. మనకు మోడీ తో యుద్ధం.. గల్లీలో ఉన్న బిల్లా ,రంగాలతో కాదు. జనాలు బీఆర్ఎస్‌ను ఊరికే ఓడగొట్టలేదు.. జనాలకు ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడంతోనే.. ఓడగొట్టారు. ప్రభుత్వం ఏర్పడ్డ వంద రోజుల లోపు మేము ఇచ్చిన హామీలు అమలు చేస్తాం. ఇప్పటికే రెండు గ్యారంటీ లు అమలు చేశాం. ఫిబ్రవరిలో మరో రెండు గ్యారంటీ లు అమలు చేస్తాం. బీఆర్ఎస్ఇచ్చిన ఒక్క హామీని కూడా పూర్తిగా అమలు చేయలేదు. ఏ హామీని అమలు చేయని బీఆర్ఎస్‌నాయకులకు మమ్మలను అడిగే హక్కు లేదు. ఫిబ్రవరి నెలాఖరు వరకు రైతు బంధు పూర్తిగా వేస్తాం.' అని రేవంత్‌రెడ్డి అన్నారు.

తాను నిజంగానే మేస్త్రి నే అని, బీఆర్ఎస్‌విధ్వంసం చేసిన దానిని సరి చేసే మేస్త్రి నీ.. అన్నారు. బీఆర్ఎస్ పార్టీని 100 మీటర్ల గొయ్యి తవ్వి ఘోరీ కట్టే మేస్త్రి ని అన్నారు. 'ఈ నెలాఖరుకు ఇంద్రవెల్లి కి వస్తున్న కాసుకోండి బిడ్డలారా .. ఎవర్నిరా కెసీఆర్ నువ్వు రాజ్య సభ సభ్యులను చేసింది.. కరోనా కాలంలో వేల కోట్లు దోచుకున్న పార్థ సారథి రెడ్డి నీ,రవి చంద్ర, దామోదర్ రావులను రాజ్యసభ సభ్యులను చేశావు' అంటూ రేవంత్‌రెడ్డి ఫైర్ అయ్యారు. పార్లమెంట్‌ఎన్నికల్లో 17కు 17 స్థానాల్లో గెలిచి బిల్లా రంగాలను తెలంగాణ బార్డర్ దాటిస్తాం. బిల్లా, రంగాలు ఎక్కువ తక్కువ మాట్లాడుతున్నారు.. చార్లెస్ సోబారాజు ఇంట్లో దుప్పటి పట్టుకుని పడుకున్నాడు. పులి బయటికి వస్తుంది అన్నాడు కదా రమ్మని చెప్పండి బోను పట్టుకుని రెడీగా ఉన్నాం. మోడీ ,కేడీ రెండు ఒక్కటే.. నాణేనికి మోడీ ఒక వైపు కెసీఆర్ ఒక వైపు...ఇక్కడ గెలిచిన ఒకటో రెండో సీట్లు కూడా కెసీఆర్ మోడీకి తాకట్టు పెడతాడు ..కేసీఆర్ నీ పీక పిసికే బాధ్యత మా పార్టీ తీసుకుంది.. ఇందిరమ్మ కమిటీలు వేస్తాము..అందులో బూత్ లెవల్ కమిటీ సభ్యులు ఉంటారు.. అని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.

**కాంగ్రెస్‌కన్నెర్ర చేస్తే బీఆర్ఎస్‌మిగలదు..**
**– డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

బిఆర్ఎస్ నాయకులు బట్టలు ఊడదీసి కొడతామంటే కాంగ్రెస్ కార్యకర్తలు చేతులు ముడుచుకొని లేరు. కాంగ్రెస్ కార్యకర్తలు ఒక్కసారి కన్నెర్ర చేస్తే రాష్ట్రంలో బీఆర్ఎస్‌మిగలదు. ప్రజాస్వామ్యంలోప్రతి పక్ష పార్టీని గౌరవించడం చేతగాని తనంగా భావించవద్దు. బట్టలు ఊడదీసి కొడతామంటే కాంగ్రెస్‌పార్టీలో ఖాళీగా ఎవరూ లేరు. భారత్ జోడో యాత్ర చేస్తున్న మనందరి ప్రియతమ నాయకులు రాహుల్ గాంధీ సందేశాన్ని గడపగడపకు తీసుకువెళ్లాలి. లౌకికవాదం కలిగిన దేశం లో ఇక్కడ పుట్టిన ప్రతి బిడ్డ ఈ దేశ పౌరుడే. ప్రతి బిడ్డకు పాలించే అర్హత ఉంది.రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఈ రాష్ట్రం నుంచి 15 సీట్లు గెలిపించి తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి కానుకగా ఇవ్వాలికాంగ్రెస్ పార్టీ కార్యకర్తలందరూ గౌరవంగా తలెత్తుకునే విధంగా ఇందిరమ్మ రాజ్యంలో ప్రజా పాలన అందిస్తాం.





# గవర్నర్ కోటా ఎమ్మెల్సీలు ఫైనల్

- **ఎమ్మెల్సీలుగా ప్రొఫెసర్‌కోదండరాం, మీర్ అమీర్ అలీఖాన్**
- **ప్రభుత్వ ప్రతిపాదనలకు ఆమోద ముద్ర వేసిన గవర్నర్**
- **కోదండరాంకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్**

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

రాష్ట్రంలో గవర్నర్ కోటా ఎమ్మెల్సీలు ఖరారయ్యారు. టీజేఎస్ చీఫ్, ప్రొఫెసర్ కోదండరాం, మీర్ అమీర్ అలీ ఖాన్ పేర్లను రాష్ట్ర ప్రభుత్వం సిఫార్సు చేయగా.. గవర్నర్ తమిళిసై సౌందర రాజన్‌గురువారం ఆమోదముద్ర వేశారు. దీంతో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ముందు కోదండరాంకు ఎమ్మెల్సీ పదవి ఇస్తామని కాంగ్రెస్ మాట ఇవ్వగా.. ఇప్పుడు ఆ మాటను నిలబెట్టుకున్నది. 2023 జూలై 31న దాసోజు శ్రవణ్ కుమార్, కుర్రా సత్యనారాయణల పేర్లను గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా సిఫారసు చేస్తూ అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం గవర్నర్‌కు సిఫారసు చేసింది. అయితే ఇద్దరి పేర్లను గవర్నర్ తమిళిసై సౌందర రాజన్ తిరస్కరించారు. రూల్స్‌మేరకు వీరిద్దరి పేర్లను ఆమోదించలేమని గవర్నర్ రాష్ట్ర ప్రభుత్వానికి తెలిపారు. దీంతో జోక్యం చేసుకోవాలని దాసోజు శ్రవణ్ కుర్రా సత్యనారాయణ హైకోర్టులో పిటిషన్‌దాఖలు చేశారు. ఇంతలోనే తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీకి ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోగా.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. దీంతో గతంలో భర్తీ చేయకుండా ఖాళీగా ఉన్న రెండు ఎమ్మెల్సీ స్థానాలను భర్తీ చేయాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు రెండు స్థానాలకు ప్రొఫెసర్ కోదండరాం, మీర్ అమీర్ అలీఖాన్ పేర్లను సిఫారసు చేసింది. ఈ సిఫారసు మేరకు ఈ ఇద్దరి పేర్లను గవర్నర్ ఫైనల్‌చేసింది. ఎన్నికల టైంలో కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ జనసమితి చీఫ్ కోదండరాం మద్దతును ప్రకటించారు. దీంతోకోదండరాం కు ఎమ్మెల్సీ పదవి ఇచ్చి కేబినెట్ లోకి తీసుకుంటారని ప్రచారం సాగుతోంది. ఈ క్రమంలోనే ఎమ్మెల్సీగా అవకాశం కల్పించారు.

# పద్మ శ్రీ అవార్డులు ప్రకటించిన కేంద్రం

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

భారతదేశంలోని అత్యున్నత పౌరపురస్కారమైన పద్మ శ్రీ అవార్డులను కేంద్ర ప్రభుత్వం గురువారం రాత్రి ప్రకటించింది. వివిధ రంగాల్లో విశేష సేవలు అందించిన వారిని ఈ ప్రతిష్టాత్మక పురస్కారాలకు కేంద్రం ఎంపిక చేసింది. మొత్తం 34 మందికి ఈ పురస్కారాలను ప్రకటించిగా.. అందులో ముగ్గురు తెలుగువాళ్లు ఉండడం గర్వకారణం. తెలంగాణకు చెందిన యక్షగాన కళాకారుడు గడ్డం సమ్మయ్య, నారాయణపేట జిల్లా దామరగిద్ద వాసి బుర్ర వీణ వాయిద్యకారుడు దాసరి కొండప్ప, ఏపీకి చెందిన హరికథ కళాకారిణి ఉమామహేశ్వరిలను ఈ అవార్డులు వరించాయి. సంప్రదాయకంగా పురుషాధిక్య రంగంలో తనకంటూ ఒక స్థలాన్ని సృష్టించుకోవడానికి మూస పద్ధతులను అధిగమించిన భారతదేశపు తొలి మహిళా ఏనుగు మహోట్ పార్వతి బారుకు పద్మశ్రీ అవార్డును రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము ప్రకటించారు. అలాగే.. కళలు విభాగంలో బీహార్ కు చెందిన భార్యాభర్తలు శాంతిదేవి పాశ్వాన్, శివన్ పాశ్వాన్‌కు.. త్రిపురకు చెందిన చక్మా రేఖాకు కేంద్రం పద్మశ్రీ అవార్డులను ప్రకటించింది.



# ఓటు కోసం బెదిరింపులు

- **ఆత్మహత్య చేసుకుంటానని ఓట్లు అడిగారు**
- **వారిపై ఈసీ చర్యలు తీసుకోవాలి**
- **ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై గవర్నర్ వ్యాఖ్యలు**
- **జేఎన్‌టీయూలో అవగాహన కార్యక్రమంలో ప్రసంగం**
- **సాధారణ పౌరుడిని అసాధారణ శక్తిగా చేసేదే ఓటు**

**విశాలభారతి, హైదరాబాద్:**

పోలింగ్ రోజు ఇచ్చే సెలవును ఓటు హక్కు కోసం వాడుకోవాలని రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ అన్నారు. సాధారణ పౌరుడిని అసాధారణ శక్తిగా చేసేదే ఓటు హక్కని చెప్పారు. విదేశాలకు వెళ్లేందుకు వీసా కోసం లైన్‌లో ఉంటారు. అలాగే ఓటు కోసం కూడా లైన్‌లో ఉండాలని సూచించారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఎన్నికల కమిషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని జేఎన్‌టీయూలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో గవర్నర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యం బతకాలంటే అందరూ ఓటు వేయాలని యువతకు సూచించారు. అభ్యర్థులను పూర్తిగా విశ్లేషించి ఓటు వేయాలన్నారు. మంచి అభ్యర్థిని ఓటర్ ఎన్నుకుంటే మంచి పాలన అందుతుందని చెప్పారు. ఇటీవల జరిగిన ఎన్నికల సందర్భంగా ఓటు వేయకపోతే చనిపోతాం.. అని ఓ అభ్యర్థి చెప్పడం సరైన పద్ధతి కాదని, ఎన్నికలను ప్రభావితం చేసే అభ్యర్థుల వ్యాఖ్యలపై ఈసీ చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఓటర్లను ఎవరూ ఫోర్స్ చేయొద్దని తెలిపారు. ఓటు శాతం పెరగడానికి ప్రకటనలు ఒక్కటే ఉపయోగపడవు అనేది ఈసీ ఆలోచన అని చెప్పుకొచ్చారు. కేంద్ర, రాష్ట్ర ఎలక్షన్ కమిషన్‌కు మధ్య వారధిగా ఉండటం తన బాధ్యత అని వెల్లడించారు. తొలిసారి హోం ఓటింగ్ మంచి పరిణామమన్నారు. ఓటింగ్ రోజు సెలవు సరదా కోసం కాదని యువత గుర్తించుకోవాలని వెల్లడించారు. ఓటు హక్కు వినియోగం అనేది యుద్ధంలో పాల్గొన్నట్లు అనుకోవాలని.. ఓటర్ మార్క్ ప్రౌడ్‌గా ఫీల్ అవ్వాలన్నారు. ఓటర్ అనే వ్యక్తి తప్పకుండా ఓటు వేయాలని, ఈవీఎం బాక్స్‌పై నోటా అనే ఆప్షన్ ఉన్నప్పటికీ దానికి నేను వ్యతిరేకమని చెప్పారు




# మూడేళ్ల కాలంగా పదివేల కోట్ల బిల్లులు పెండింగ్

**మొదటిపేజీ తరువాయి**

గురించి గత ముఖ్యమంత్రి చెప్పుకునే వీలు లేకుండా పోయిందన్నారు. ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం కొన్ని రోజుల వ్యవధిలోనే జి.వో. నం. 25 తీసుకువచ్చి కాంట్రాక్టర్ల సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకుందన్నారు. ఇటువంటి సమస్యలు దేశవ్యాప్తంగా ఎక్కడా చోటుచేసుకోకుండా ఉండేందుకు.. ప్రధానమంత్రి నరేంద్రమోడి భావాలకు అనుగుణంగా.. కామన్ కాంట్రాక్ట్ డాక్యుమెంట్ .. అనే విధానాన్ని జాతీయ స్థాయిలో అమలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కన్వెన్షన్ ఆర్గనైజింగ్ కమిటీ చైర్మన్ బొల్లినేని శీనయ్య మాట్లాడుతూ.. తమ అసోసియేషన్ జాతీయ సమ్మేళనం తొలి కార్యక్రమాన్ని 2016లో హైదరాబాద్ రామోజీ ఫిల్మ్ సిటీలో నిర్వహించామని గుర్తుచేశారు. ఏ రాష్ట్రంలోనైనాగానీ అటు ప్రభుత్వానికీ, ఇటు కాంట్రాక్టర్ల కార్యకలాపాల రంగానికి మధ్య సంధానకర్తగా ఆలిండియా బిల్డర్స్ అసోసియేషన్ కార్యకలాపాలు ఉంటాయన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుంచే గత మూడేళ్ళ కాలంగా సుమారు పదివేలకోట్ల రూపాయల మేరకు కాంట్రాక్టర్లకు చెల్లించాల్సిన బకాయిలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎన్. సచ్చిదానందరెడ్డి మాట్లాడుతూ ప్రతి రెండేళ్ళకు ఒకసారి తమ అసోసియేషన్ జాతీయ సమ్మేళనం జరుగుతుందన్నారు.

**మూడురోజులపాటు ఆలిండియా సదస్సు**

ఈనెల 27 నుంచి 29వరకు జరిగే మూడ్రోజుల సదస్సులో ఆలిండియా స్థాయిలో నిర్మాణ రంగ నిపుణులు, వేలాదిమంది అసోసియేషన్ సభ్యులు, కాంట్రాక్ట్ కార్యకలాపాల నిపుణులు, అనుభవజ్ఞులైన బిల్డర్లు నిర్మాణరంగానికి సంబంధించిన ప్రముఖులు హాజరవుతారని తెలిపారు. ఈ సదస్సుకు దేశం నలుమూలల నుంచి వేలాదిమంది అసోసియేషన్ సభ్యులు, కాంట్రాక్ట్ కార్యకలాపాల నిపుణులు, అనుభవజ్ఞులైన బిల్డర్లు నిర్మాణరంగానికి సంబంధించిన ప్రముఖులు విచ్చేస్తున్నారని తెలిపారు. ఈ సమావేశంలో సదస్సు కార్యదర్శి సచ్చిదానంద రెడ్డి, బిఏఐ మెంబర్స్ కమిటీ చైర్మన్ డి.వి.యన్ రెడ్డి, హైదరాబాద్ సెంటర్ చైర్మన్ భూపేందర్ సింగ్, కన్వెన్షన్ వైస్ చైర్మన్ బల్మూరి సుగుణాకర్ రావు , కన్వెన్షన్ ఫైనాన్స్ కమిటీ చైర్మన్ సంకినేని కృష్ణారావు, కోశాధికారి నరేందర్ రెడ్డి, కన్వెన్షన్ జాయింట్ సెక్రటరీ వి.సుధాకర్ లతో పాటు కమిటీ సభ్యులు చంద్రశేఖర్ రెడ్డి, వి.భాస్కర్ రెడ్డి, జి.సంతోష్ రెడ్డి పలువురు పాల్గొన్నారు.



'వాసవి' గ్రూప్ చైర్మన్ యెర్రం విజయ్‌కుమార్ గారికి గురువారం ' విశాల భారతి' దినపత్రిక నూతన క్యాలెండర్‌ను అందజేసిన 'కీర్తి మీడియా హౌజ్'డైరెక్టర్ మాదారపు అశోక్
–విశాల భారతి, స్టేట్ బ్యూరో




# జాతీయ ఓటర్ల దినోత్సవం

**ఆర్మూర్, విశాల భారతి:** ఆర్మూర్ పట్టణంలో గురువారం 14వ జాతీయ ఓటర్ల దినోత్సవన్ని తాసిల్దార్ కార్యాలయంలో నిర్వహించారు. ఓటర్ చైతన్య ర్యాలీని తాసిల్దార్ కార్యాలయం నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు చేపట్టారు. ఓటర్ ప్రతిజ్ఞ కార్యక్రమంలో అధికారులు ఉద్యోగులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తాసిల్దార్ శ్రీకాంత్, ఎంపీడీవో శ్రీనివాసులు మాట్లాడుతూ ఓటు హక్కు కలిగిన ప్రతి పౌరుడు తన ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై గంగాధర్, డిప్యూటీ తాసిల్దార్ విజయకాంత్, తదితరులు పాల్గొన్నారు.



# హైదరాబాద్ బయలుదేరిన కాంగ్రెస్ నాయకులు

**ఆర్మూర్, విశాల భారతి:** ఆర్మూర్ నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన బూత్ స్థాయి కన్వీనర్ల సమావేశానికి కాంగ్రెస్ ముఖ్య నాయకులు గురువారం ఆర్మూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో సమావేశంలో పాల్గొనడానికి తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వినయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రానున్న రెండు నెలలలో పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రతి కాంగ్రెస్ కార్యకర్త నిబద్ధతతో పనిచేయాలి అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేసిన సభ్యులను గెలిపించాలని కోరారు. ప్రతి కార్యకర్తకి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు .



# ప్రధాన రహదారుల్లో స్పీడ్ బ్రేకర్స్ నిర్మించాలి

**మాడుగుల, విశాల భారతి:** గత కొంతకాలంగా కలకొండ గ్రామంలో ప్రధాన రహదారిపై స్పీడ్ బ్రేకర్స్ లేకపోవడంతో ఇప్పటికీ అనేక యాక్సిడెంట్లు జరగడంతో కొంతమంది అక్కడికక్కడే దుర్మరణం చెందారు. మరికొందరు క్షతగాత్రులు అయ్యారు. దీనిపై స్పందించిన గ్రామ ప్రజలు ఎంపిడివో రాఘవులు, MRO, పంచాయతీ సెక్రెటరీ లింగం అధికారులను కలిసి వినతి పత్రాలు అందజేసారు. అదేవిధంగా మండలంలోని పోలీస్ స్టేషన్లో సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ గౌడ్ ని కలసారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి బాలరాజు గౌడ్ ,ఎలికంటి సైదులు ,డొంకి శ్రీను , పల్లె రాజు గౌడ్, గోరంట్ల మల్లేష్ యాదవ్ , చింతపల్లి వెంకటయ్య గౌడ్ ,కురుమ రాములు ,డొంకి నవీన్ , బూరెల చంద్రయ్య, మేకల సైదులు, మై బిల్లి తదితరులు పాల్గొన్నారు.



నూతన సంవత్సర విశాలభారతి దినపత్రిక క్యాలెండర్ ను నూతనకల్ మండల ఎంపీడీవో ఇందిరా, ఎంపీపీ భూరెడి కళావతి సంజీవరెడ్డి, జడ్పిటిసి కందాల దామోదర్ రెడ్డి నూతనకల్ ఎంపీటీసీ -2 రమా మల్లారెడ్డి లు విశాలభారతి నూతనకల్ మండల రిపోర్టర్ మున్న వెంకటేష్ అవిష్కరించారు





# చిరంజీవి, వెంకయ్య నాయుడుకు పద్మవిభూషణ్

- రిపబ్లిక్ దినోత్సవం వేళ ప్రకటించిన కేంద్రం

**విశాలభారతి,హైదరాబాద్:**

గణతంత్ర దినోత్సవం వేళ కేంద్ర ప్రభుత్వం 'పద్మ' పురస్కారాలను ప్రకటించింది. వివిధ రంగాల్లో విశేష సేవలు అందించినవారిని ఈ ప్రతిష్ఠాత్మక అవార్డులకు ఎంపిక చేసింది. ప్రముఖ సినీ నటుడు చిరంజీవి, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడుతో పాటు ఐదుగురిని కేంద్రం పద్మవిభూషణ్‌తో గౌరవించింది. ఈ ఏడాది మొత్తం 132 మందికి పురస్కారాలు ప్రకటించగా.. వీటిలో ఐదుగురికి పద్మ విభూషణ్, 17 మందికి పద్మభూషణ్, 110 మందికి పద్మశ్రీలు దక్కాయి. దేశ అత్యున్నత పౌర పురస్కారమైన 'భారతరత్న'ను బిహార్ జననాయక్, మాజీ సీఎం కర్పూరి ఠాకూర్ (మరణానంతరం) ఇటీవల ప్రకటించిన విషయం తెలిసిందే.

**పద్మవిభూషణులు వీరే..**

వైజయంతి మాల బాలి (కళారంగం) తమిళనాడు
కొణిదెల చిరంజీవి (కళారంగం) ఆంధ్రప్రదేశ్
వెంకయ్యనాయుడు ( ప్రజా వ్యవహారాలు) ఆంధ్ర ప్రదేశ్
బిందేశ్వర్ పాఠక్ (సామాజిక సేవ) బిహార్
పద్మ సుబ్రమణ్యం (కళారంగం) తమిళనాడు

తొలుత అన్‌సంగ్ హీరోస్ పేరిట 34మందికి పద్మశ్రీ అవార్డులు ప్రకటించగా.. వీరిలో తెలుగు రాష్ట్రాలకు చెందిన పలువురు కళాకారులు ఉన్నారు. ఏపీలోని తూర్పుగోదావరి జిల్లా కపిలేశ్వరపురానికి చెందిన హరికథ కళాకారిణి ఉమామహేశ్వరి, తెలంగాణలో నారాయణపేట జిల్లా దామరగిద్దకు చెందిన బుర్ర వీణ వాయిద్యకారుడు దాసరి కొండప్ప, జనగామకు చెందిన యక్షగాన కళాకారుడు గడ్డం సమ్మయ్యకు పద్మశ్రీ అవార్డు వరించింది. పద్మశ్రీ అవార్డుల జాబితా విడుదలైనప్పటికీ పద్మవిభూషణ్, పద్మభూషణ్ అవార్డులు ఇంకా ప్రకటించాల్సి ఉంది.

# బహుజన రాజ్యాం కోసం సైనికుడిలా పనిచేయాలి


- చేవెళ్ల పార్లమెంట్ ఇంచార్జి బర్క కృష్ణయాదవ్
- చేవెళ్ల అసెంబ్లీ ఇంచార్జీ రాజమహేంద్ర వర్మ

**షాబాద్, విశాల భారతి:** బహుజన రాజ్యాం కోసం ప్రతి కార్యకర్త సైనికునిలా పనిచేయాలని బీఎస్పీ చేవెళ్ల పార్లమెంట్ ఇంచార్జీ బర్క కృష్ణయాదవ్, చేవెళ్ల ఆసెంబ్లీ ఇంచార్జ్ రాజమహేంద్ర వర్మ పేర్కొన్నారు. గురువారం షాబాద్ మండల కేంద్రంలోని పీఆర్ఆర్ స్టేడియంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. అనంతరం షాబాద్ మండల బీఎస్పీ పార్టీ అధ్యక్షుడిగా కందివనం శ్రీశైలంను కోశాధికారిగా చందును నియమించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు బహుజన రాజ్యాం కోసం ప్రతి కార్యకర్త సైనికునిల పనిచేయాలని అన్నారు. మాయావతి స్ఫూర్తితో బహుజనులకు రాజ్యాధికారంలో వాటా కల్పించేందుకే బిఎస్పీ పోరాటం చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కర్రె శ్రీశైలం, అసెంబ్లీ అధ్యక్షులు టి. చందు, మండల ఉపాధ్యక్షులు రవికుమార్, కార్యదర్శి మహేదర్, సీనియర్ నాయకులు మున్నూరుకాపు శ్రీనివాస్, పులిగారి సతీష్, బీసీ సేన మండల, అధ్యక్షులు జవాజి రమేష్ యాదవ్, గడమీద నర్సింహులు, జంగయ్య, మల్లేష్, తదితరులున్నారు.



# తాటికల్లుతో ఎన్నో ప్రయోజనాలు

**సైదాపూర్, విశాల భారతి:** తాటికల్లులో విటమిన్లు, లవణాలు, ఖనిజాలు మెండుగా ఉంటాయి. ఇవి మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. అందుకే దీన్ని గ్రామప్రజలు దివ్య ఔషదంలా భావించి తాగుతూ ఉంటారు. అయితే ఇక్కడే ఒక విషయం గుర్తించుకోవాలి. ఏదైనా సరే పరిమితికి మించితే అది ప్రమాదకరంగా మారుతుంది. ఇది తాటికల్లును తాగే విషయంలో కూడా వర్తిస్తుంది. మరి ఈ తాటికల్లును ఏ సమయంలో తాగాలి? ఎప్పుడు తాగాలి? ఎలా తాగితే మన ఆరోగ్యానికి మంచిదో ఇప్పుడు తెలుసుకుందాం పదండి. తాటికల్లును చెట్టునుంచి తీసిన వెంటనే తాగాలి. ఇలా తీసిన కల్లులో ఓ రకమైన సూక్ష్మజీవి ఉంటుంది. అందుకే చెట్టునుంచి తీసిన వెంటనే ఆ సూక్ష్మజీవి మన శరీరంలోకి వెళ్లి క్యాన్సర్ కారకాలు ఉంటే వాటిని చంపేస్తుందని ఆయుర్వేదం చెబుతోంది. అదే కొన్ని గంటల పాటు కల్లును అలాగే ఉంచితే అది బాగా పులిసి ఆల్కహాల్ లాగా తయారవుతుంది. అలా మారిన కల్లును తాగితే మన ఆరోగ్యానికి అంత మంచిది కాదు. ఈ తాటికల్లును తాగడం వల్ల టైఫాయిడ్, డయేరియా వంటి రోగాలు సోకడానికి కారణమయ్యే వైరస్ లకు ఇది శక్తివంతంగా పనిచేసి వాటితో పోరాడుతుంది. కడుపును క్లీన్ చేసే గుణాలు కల్లులో ఉంటాయి. అచ్చమైన తాటి



కల్లును తాగినప్పుడు కాస్త మత్తుగా ఉంటుంది అని కూడా అంటూ ఉంటారు. ప్రతి ఆరోగ్య సమస్యకి కల్లు ద్వారానే పరిష్కారం వెతుక్కునేవారు అంటే కల్లుకు ఎంత ప్రాముఖ్యతను ఇచ్చేవారు అర్థం చేసుకోవచ్చు. అలాగే తాటికల్లులో పొటాషియం అధికంగా ఉంటుంది. దీని వల్ల గుండె సంబంధిత వ్యాదుల బారిన పడకుండా కాపాడుతుంది. అంతే కాకుండా తాటికల్లు బ్లడ్ ప్రెషర్ కంట్రోల్ చేయటంలో బాగా పనిచేస్తుంది.



# విజేతలకు బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే

**చిట్యాల,విశాలభారతి:** ఎన్ఎస్ యుఐ ఆధ్వర్యంలో వెలిమినేడు గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహించిన మండల స్థాయి వాలీబాల్ పోటీలలో వనిపాకల గ్రామం ప్రథమ బహుమతి గెలుచుకోగా ద్వితీయ బహుమతి వెలిమినేడు గ్రామం గెలుచుకున్నారు. విజేతలకు ఎమ్మెల్యే వేముల వీరేశం జట్టు సభ్యులకు షీల్డ్ 10వేల రూపాయల నగదు,ద్వితీయ బహుమతి 5వేల రూపాయలు అందజేయడం జరిగింది. ప్రథమ బహుమతి అంతటి పారిజాత నరసింహ గౌడ్ సహకారంతో ద్వితీయ బహుమతి చీమల వీరేశం సహకారంతో ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో సర్పంచ్ దేశబోయిన మల్లమ్మ పాపయ్య, పిఏసిఎస్ చైర్మన్ రఘుమారెడ్డి, ఏసిఎస్ మాజీ చైర్మన్ పిశాటి భీష్మ రెడ్డి, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ధర్మారావుపెట్ కాంగ్రెస్ పార్టీ కమిటీ అధ్యక్షులుగా శ్రీనివాస్

**మంచిర్యాల, విశాల భారతి:** మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖమ్మ ప్రేమ్ సాగర్ రావు ఆదేశాల మేరకు కాసిపేట మండల ధర్మారావుపేట్ గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ కమిటీ కాసిపేట మండల అధ్యక్షులు వేముల కృష్ణ అధ్యక్షతన పార్వతి మల్లేష్ ఎంపీటీసీ ఆధ్వర్యంలో ధర్మారావుపెట్ గ్రామ కాంగ్రెస్ పార్టీ కమిటి అధ్యక్షులుగా గోపు శ్రీనివాస్ ఎన్నికైయ్యారు. ఉప అధ్యక్షులుగా చొప్పదండి గట్టయ్య, గుమ్ముల నరేష్, ప్రధాన కార్యదర్శిగా కొప్పుల శంకరయ్య, ప్రచార కార్యదర్శి బాణాల చారి ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి జంగిలి రమేష్ యాదవ్, చెన్నవేని చంద్రయ్య, నేరేళ్ల రవి, తన్నీరు మహేష్, ఎర్రోజుల శంకరయ్యz అల్లముల నాగయ్య, గుమ్ముల రవి, మెరుగు రాకేష్, రాంపెల్లి కుమార్, మామిడల ప్రసాద్, ముత్యాల కుమార్, బరిగెల కిరణ్, తదితరులు పాల్గొన్నారు.



నూతన సంవత్సర విశాలభారతి క్యాలెండర్ ను తొర్రూరు PACS చైర్మన్ కాకిరాల ప్రసాద్ సీనియర్ పాత్రికేయులు దూలం శ్రీను, విశాలభారతి తొర్రూరు పాత్రికేయులు కార్తిక్ లు అవిష్కరించారు

# భీమ్‌గల్ సీఐ వెంకటేశ్వర్లు బదిలీ

**బాధ్యతలు చేపట్టిన నాగపురి శ్రీనివాస్**

**బాల్కొండ, విశాల భారతి:** బాల్కొండ నియోజకవర్గం భీమ్‌గల్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్ స్పెక్టర్ గా నాగపురి శ్రీనివాస్ గురువారం బాధ్యతలు తీసుకున్నారు. బదిలీపై భీమ్‌గల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా వచ్చిన అంకటి వెంకటేశ్వర్లు ఐజి కార్యాలయానికి బదిలీ అయ్యారు.డిసిఆర్బి నిర్మల్ లో నాగపురి శ్రీనివాస్ విధులు నిర్వహించారు.



# రాష్టంలో ఇప్పటికీ దొరల పాలనే

- ఝాన్సీ జుట్టు పట్టి లాగడం అరాచకం
- కాంగ్రెస్.. పోలీసులను దాడులు చేయాలని ఆదేశించిందా?
- అదృష్టవశాత్తు కాంగ్రెస్ కు అధికారం
- బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాణిరుద్రమ

**విశాలభారతి,హైదరాబాద్:**

ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు తర్వాత పదేండ్ల పాటు దొరలు, దురహంకార పాలన సాగిందని, ప్రభుత్వం మారితే.. మార్పు జరుగుతుందేమోనని ఆశించామని, అయినా ఇప్పటికీ తెలంగాణలో దొరల పాలనే సాగుతోందని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమ దేవి విమర్శలు చేశారు. దీనికి రాజేంద్రనగర్ అగ్రికల్చర్ యూనివర్సిటీలో జరిగిన ఘటనే నిదర్శనమని ఆమె మండిపడ్డారు. నాంపల్లి బీజనేపీ రాష్ట్ర కార్యాలయంలో గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు. అదృష్టవశాత్తు కాంగ్రెస్ కు అధికారంలోకి వచ్చిందని ఆమె పేర్కొన్నారు. అయినా తెలంగాణలో అప్రజాస్వామిక పాలన సాగుతోందని ఆమె ధ్వజమెత్తారు. హక్కుల కోసం ప్రశ్నించే గొంతుకలను నొక్కేస్తున్నారని విరుచుకుపడ్డారు. యూనివర్సిటీ భూమిని కోర్టు కోసం కాకుండా వర్సిటీకే ఉండాలని డిమాండ్ చేస్తూ ఏబీవీపీ ఎన్నో రోజులుగా డిమాండ్ చేస్తోందని, దీనిపై నిరసనకు దిగిన ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి ఝాన్సీని మహిళా కానిస్టేబుల్ జుట్టు పట్టి లాగడం అరాచకమని రుద్రమ ఫైరయ్యారు. కాంగ్రెస్ సర్కార్.. పోలీసులకు విద్యార్థులపై దాడులు చేయాలని ఆదేశాలిచ్చిందా? అని ఆమె ప్రశ్నించారు. పదేండ్లు పాలించిన దొరను మించిన దొరలా కాంగ్రెస్ వ్యవహరిస్తోందని ఆమె



విరుచుకుపడ్డారు. రేవంత్ రెడ్డి దొరలా వ్యవహరిస్తున్నాడని విమర్శలు గుప్పించారు. యువతిని జుట్టు పట్టి లాక్కెళ్లడంపై ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుందో సమాధానం చెప్పాలని ఆమె నిలదీశారు. కాంగ్రెస్.., మహిళా వ్యతిరేక ప్రభుత్వంటూ ఆగ్రహం వ్యక్తపంచేశారు. మహిళలపై ఇలాంటి ఘటనలు జరుతుంటే బీజేపీ చూస్తూ ఊరుకోబోదని ఆమె రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని, ఈ ఘటనపై పూర్తిస్థాయిలో ఎంక్వైరీ చేయాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ ఘటనపై బీఆర్ఎస్ నేతలు తమకంటే ముందు స్పందించారని అంటున్నారని, ఆ నేతలకు అంత చిత్తశుద్ధి ఉంటే మాజీ ఎమ్మెల్యే ఒక మహిళను వేధిస్తున్నాడని ఫిర్యాదు చేస్తే ఎందుకు పట్టించుకోలేదో సమాధానం చెప్పాలని ఆమె నిలదీశారు. ఢిల్లీలో తెలంగాణ భవన్ ముందు ధర్నాకు దిగినా ఎందుకు మౌనం వహించారని ప్రశ్నించారు. మరో మాజీ ఎమ్మెల్యే ఒక సర్పంచ్‌ను వేధించినా ఎందుకు పట్టించుకోలేదని రుద్రమ ఆగ్రహం వ్యక్తంచేశారు.



# ప్రొఫెసర్ కోదండరాంని సన్మానించిన ముజీబ్

**విశాలభారతి,హైదరాబాద్:**

గురువారం నాడు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా ప్రొఫెసర్ కోదండరాం ని నియమించారు. ఈ సందర్భంగా టీఎన్జీవోస్ యూనియన్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు డా.యస్.ఏం.హుస్సేని (ముజీబ్) మర్యాదపూర్వకంగా ప్రొఫెసర్ కోదండరాం ని కలిసి శాలువాతో సత్కరించారు. వారి సేవలు ఇటు ఉద్యోగులకు అటు నిరుద్యోగులకు చాలా అవసరమని రానున్న రోజుల్లో వారి నాయకత్వంలో రాష్ట్రం మరిన్ని అభివృద్ధి సంక్షేమ పథకాలు చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా సభ్యులు బొల్లిగిద్ద శంకర్ మరియు ఇతరులు పాల్గొన్నారు.

# ఎంసెట్ పేరు మార్పు

- ఈఏపీ సెట్‌గా మార్చుతూ ఉత్తర్వులు
- తెలంగాణ ఉమ్మడి ప్రవేశ పరీక్షల షెడ్యూల్ విడుదల
- విడుదల చేసిన ఉన్నత విద్యామండలి
- మే 9 నుంచి 11వ తేదీ వరకు ఎంసెట్
- మే 12, 13 తేదీల్లో అగ్రికల్చర్ అండ్ ఫార్మాసీ ప్రవేశ పరీక్ష

**విశాలభారతి,హైదరాబాద్:**

202425 విద్యాసంవత్సరానికి ఎంసెట్ (ఈఏపీ సెట్) సహా మరో ఆరు కామన్ ఎంట్రెన్స్ టెస్టుల తేదీలు ఖరారయ్యాయి. ఇక ఉమ్మడి ప్రవేశ పరీక్షలకు సంబంధించిన షెడ్యూల్‌ను ఉన్నత విద్యామండలి గురువారం విడుదల చేసింది. అయితే ఎంసెట్ పేరును ఉన్నత విద్యామండలి మార్చింది. టీఎస్ ఈఏపీసెట్ గా మారుస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

మే 9 నుంచి 11వ తేదీ వరకు ఎంసెట్ ఇంజినీరింగ్ కోర్సులకు ప్రవేశ పరీక్ష నిర్వహించున్నారు. మే 12, 13 తేదీల్లో అగ్రికల్చర్ అండ్ ఫార్మాసీ ప్రవేశ పరీక్ష జరగనుంది. జేఎన్టీయూ హైదరాబాద్ ఆధ్వర్యంలో టీఎస్ ఎంసెట్ నిర్వహించనున్నారు. ఇక టీఎస్ ఈసెట్ ప్రవేశ పరీక్ష ఉస్మానియా యూనివర్సిటీ ఆధ్వర్యంలో జరగనుంది. ఈ ప్రవేశ పరీక్షను మే 6వ తేదీన నిర్వహించనున్నారు. బీఈడీ కోర్సులో ప్రవేశం కోసం ఉద్దేశించిన టీఎస్ ఎడ్ సెట్ ప్రవేశ పరీక్ష మే 23న జరగనుంది. నల్గొండలోని మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఈ పరీక్షను నిర్వహించనుంది. 3 ఏండ్ల న్యాయవిద్య, 5 ఏండ్ల లా కోర్సులో ప్రవేశానికై నిర్వహించే టీఎస్ లా సెట్ ఎంట్రన్స్ టెస్ట్.. జూన్ 3వ తేదీన నిర్వహించనున్నారు. అదే రోజు... ఎల్ఎల్ఎం ఎంట్రెన్స్ టెస్టును కూడా నిర్వహించనున్నారు. లాసెట్, పీజీ ఎల్ సెట్ లను ఉస్మానియా యూనివర్సిటీ నిర్వహించనుంది.

ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశం కోసం నిర్వహించే టీఎస్ ఐసెట్ ప్రవేశ పరీక్ష.. జూన్ 4, 5వ తేదీల్లో నిర్వహించనున్నారు. కాకతీయ యూనివర్సిటీ నిర్వహణలో ఈ కామన్ ఎంట్రెన్స్ టెస్టు జరగనుంది. ఎంటెక్, ఎం ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశం కోసం ఉద్దేశించిన టీఎస్ పీజీఈసెట్ పరీక్ష... జూన్ 6 నుంచి 8 తేదీల మధ్యలో నిర్వహించనున్నారు. హైదరాబాద్ జేఎన్టీయూ ఆధ్వర్యంలో ఈ కామన్ ఎంట్రెన్స్ టెస్టులు జరగనున్నాయి. బీపీఎడ్, డీపీఎడ్ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే టీఎస్ పీఈసెట్ పరీక్ష జూన్ 10 నుంచి 13వ తేదీల మధ్యలో నిర్వహించనున్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS
www.vishalabharati.com
epaper:vishalabharati.com
జనరల్ న్యూస్
vishalabharathi Telugu Daily
శుక్రవారం, 26.01.2024 హైదరాబాద్





# అవార్డును స్వీకరించి కలెక్టర్

**సూర్యాపేట, విశాలభారతి :** ఎన్నికల నిర్వహణలో విశేష కృషి చేసిన అధికారులను రాష్ట్ర ఎన్నికల సంఘం గుర్తించి గౌరవించే అవార్డుకు సూర్యాపేట జిల్లా కలెక్టర్ ఎంపికయ్యారు. జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు 2024 బెస్ట్ ఎలక్టోరల్ ప్రాక్టీస్ అవార్డుకు ఎంపికయ్యారు. జిల్లా కలెక్టర్ ఇటీవల నిర్వహించిన అసెంబ్లీ ఎన్నికల నిర్వహణలో ఉత్తమ ప్రతిభను కనబరిచినందుకు ప్రత్యేక గుర్తింపు లభించింది. జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఎలక్టోరల్ ప్రాక్టీస్ విభాగం కింద స్టేట్ కేటగిరీ అవార్డుకు కలెక్టర్ వెంకట్రావును రాష్ట్ర ఎన్నికల సంఘం ఎంపిక చేసింది. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. గురువారం నిర్వహించే జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా హైద్రాబాద్‌లోని జెన్‌టీయూ ఆడిటోరియంలో రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ చేతుల మీదుగా ఈ అవార్డును స్వీకరించారు.

# బైక్ ర్యాలీ జయప్రదం చేయండి

**సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు**

**సూర్యాపేట, విశాలభారతి:** బిజేపి ప్రభుత్వ కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలకు నిరసనగా శుక్రవారం జరుగు బైక్ ర్యాలీ లో అధిక సంఖ్యలో అన్నీ రంగాల కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు కొరారు. గురువారం జిల్లా కేంద్రం లోని సీఐటీయూ కార్యాలయం లో జరిగిన సూర్యాపేట పట్టణ మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ ముఖ్య కార్యకర్తల సమావేశం లో ఆయన పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా నెమ్మాది మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వము కార్మికులకు కనీస వేతన చట్టం అమలు చేయకుండా కార్పొరేట్ కంపెనీలకు మేలు చేసే విధానాలు అమలుచేస్తున్నారని ఆయన ఆరోపించారు.బిజేపి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్పొరేట్ కంపెనీలకు లక్షల కోట్లు లాభాలు పోగుబడ్డాయని ఆయన విమర్శించారు.ప్రభుత్వ, ప్రయివేటు రంగాల్లో పని చేసే ఉద్యోగుల సంఖ్య రోజూ రోజుకు కుదించ బడుతున్నారని ఆయన ఆయన ఆరోపించారు.ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులకు కనీస వేతనం నెలకు 26 వేలు ఇవ్వాలని స్వయానా సుప్రీం కోర్టు చెప్పిన కానీ పాలకులు పెడ చెవిన పెట్టడం అన్యాయం అన్నారు.ఈ నెల 26 నుండీ ఫిబ్రవరి 16 వరకు పారిశ్రామిక గ్రామీణ బంద్ ను జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అద్యక్షుడు ఒగోటి దశరద, బండారు మురళి, శివ, రేణుక, పరుశురాం ఎల్లమ్మ, తదితరులు ఉన్నారు.





## ఎంపీపీని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**మరిపెడ, విశాలభారతి:** మండల పరిషత్ వైస్ ఎంపీపీ అశోక్ రెడ్డిని హనుమకొండ లోని శరణ్య హాస్పటల్ నందు చికిత్స పొందుతున్న అశోక్ రెడ్డిని డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డిఎస్ రెడ్య నాయక్ విషయం తెలుసుకున్న వెంటనే అక్కడికెళ్లి పరామర్శించారు.



## కాంగ్రెస్ పార్టీ సమావేశానికి హాజరైన సమరం రెడ్డి

**శాలిగౌరారం, విశాలభారతి:** మండల కేంద్రం నుంచి హైదరాబాదులో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎల్బీ స్టేడియంలో ఏర్పాటుచేసిన బూత్ లెవెల్ స్థాయి సమావేశానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సమరం రెడ్డి మండల వ్యాప్తంగా ముఖ్య నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు అనుబంధ సంఘాల నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సమరం రెడ్డి మాట్లాడుతూ ఎల్బీ స్టేడియంలో బూత్ సాయి సమావేశాన్ని ఏర్పాటు చేయడం రానున్న పార్లమెంటు ఎన్నికలకు ఎంతో దోహదపడుతుందని తెలంగాణలో పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధికంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించేందుకు తెలంగాణ ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు.



## దళిత మహిళను పీఠంపై నుంచి దించాలా..?

**టీఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు తప్పెట్ల శ్రీరాములు**

**సూర్యాపేట, విశాలభారతి:** 70 సంవత్సరాల సూర్యాపేట మున్సిపల్ చరిత్రలో ఒక జనరల్ స్థానంలో దళిత మహిళను మాజీ మంత్రి జగదీష్ రెడ్డి మున్సిపల్ చైర్పర్సన్ గా చేస్తే నేడు అధికారపక్షం పన్నాగాలు పన్ని అవిశ్వాసం పెట్టి ఆమెను పీఠం పైనుంచి దించేయాలనుకోవడం కుట్ర పూరితం, దుర్మార్గమైన చర్యా అని టిఎంఆర్పిఎస్ జాతీయ అధ్యక్షులు తప్పెట్ల శ్రీరాములు మాదిగ అన్నారు. సూర్యాపేట మున్సిపల్ చైర్పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ పై పెట్టిన అవిశ్వాసాన్ని ఉపసంహరించుకోవాలని కోరుతూ గురువారం బాబు జగ్జీవన్ రావ్ విగ్రహం వద్ద ఆందోళన నిర్వహించి మాట్లాడారు. నాలుగేళ్ల పరిపాలనలో మున్సిపల్ చైర్పర్సన్ అన్నపూర్ణ చేసిన అవినీతి ఏమిటో చేయని అభివృద్ధి ఏందో చెప్పాలన్నారు. సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలో విలీన గ్రామాలు కలిసినప్పటికీ ఏ ఒక్క వార్డును నిర్లక్ష్యం చేయకుండా అన్ని వార్డులకు సమానంగా నిధులు కేటాయించి అభివృద్ధి చేసిన ఘనత మున్సిపల్ చైర్పర్సన్ అన్నపూర్ణకే దక్కుతుందన్నారు. కరోనా సమయంలో కూడా ప్రతి వార్డుకు వెళ్లి ఎవరికి ఏం కావాలో అడిగి తెలుసుకుని మంత్రి జగదీష్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సేవలు అందించిన అన్నపూర్ణ ను చైర్పర్సన్ పదవి నుంచి దింపేయాలనుకోవడం అనాలోచితం అన్నారు. నాడు ముఖ్యమంత్రి కేసిఆర్, మంత్రి జగదీష్ రెడ్డిలు ఓ జనరల్ స్థానంలో దళిత మహిళను చైర్పర్సన్ గా చేస్తే పాలాభిషేకాలు చేసిన నాయకులు నేడు ఎందుకు వ్యతిరేకిస్తున్నారో సమాధానం చెప్పాలి. అధికార పక్షంలో ఉంటేనే అభివృద్ధి జరుగుతుందని అనుకోవడం పొరపాటని అగ్రవర్ణాలతో కలసి అధికారపక్షం ఆడించే కుట్రలో కౌన్సిలర్లు బలి కావద్దని అన్నారు. కార్యక్రమంలో టిఎంఆర్పిఎస్ జిల్లా అధ్యక్షులు పుట్టల శ్రావణ్ కుమార్ మాదిగ, పట్టణ అధ్యక్షుడు పిడమర్తి మధు, జిల్లా మహిళా అధ్యక్షురాలు బొడ్డు సైదమ్మ, నియోజకవర్గ ఇన్చార్జి బొడ్డు మల్సూర్, నాయకులు బొల్లి అశోక్, నకిరేకంటి సైదులు, కొండేటి సందీప్, మీసాల శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ హయాంలోనే గ్రామాల అభివృద్ధి

- నియోజకవర్గ అభివృద్దే నా ధ్యేయం - ఎమ్మెల్యే వేముల
- పలు అభివృద్ధి పనుల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వేముల వీరేశం

**చిట్యాల,విశాలభారతి:** కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. చిట్యాల మండలం పెరెపల్లి, బోంగోని చెర్వు గ్రామాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలకి ఎమ్మెల్యే వేముల శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పేరేపల్లి గ్రామంలో 15 లక్షల రూపాయల నిధులతో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం బొంగోని చెరువు గ్రామంలో ఐదు లక్షల రూపాయలతో డ్రైనేజీ, 5 లక్షల రూపాయలతో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నకిరేకల్ నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని సస్యశ్యామలంగా చేస్తానని అన్నారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. గత బిఆర్ ఎస్ పాలకుల చేతుల్లో నిరాదరణకు, నిర్లక్ష్యానికి గురైన అనేక గ్రామాలని అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లాజర్, సర్పంచులు సామిడి మోహన్ రెడ్డి, అంతటి వెంకటేష్ గౌడ్, దేశ బోయిన మల్లమ్మ, జనగాం రవీందర్,మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనరసింహ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాటం వెంకటేశం, నాయకులు కంచర్ల వెంకటరెడ్డి, నర్రా మోహన్ రెడ్డి, బట్టు ఐలేష్, ఏర్పుల పరమేష్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు వివిధ హోదాలో ఉన్న నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## టాక్టర్స్ ర్యాలీని జయప్రదం చేయండి

**వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు**

**మోతె, విశాల భారతి:** బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక,వ్యవసాయ కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ ఎస్ కే యం పిలుపులో భాగంగా జనవరి 26న కోదాడ నియోజకవర్గ కేంద్రంలో జరిగే టాక్టర్స్ ర్యాలీని జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు పిలుపునిచ్చారు. మోతే మండల పరిధిలోని రాఘవాపురం ఎక్స్ రోడ్డు గ్రామంలో జరిగిన సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘుల మండల కమిటీల ఆధ్వర్యంలో జరిగిన కార్మిక, కర్షక ఐక్యత అనే అంశంపై మండల సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక , రైతు , ప్రజా వ్యతిరేక విధానాల వలన అవలంబిస్తున్న కార్పోరేటు మతోన్మాద విధానాల మూలంగా దేశంలోని కార్మిక వర్గం రైతాంగం పేద ప్రజలందరూ అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా కుదించడం జరిగిందని సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనాలను అమలు చేయకుండా కార్మికులను మోసం చేస్తుందని విమర్శించారు. అదేవిధంగా రైతులకు ఉరితాడు బిగించే విధంగా తీసుకొచ్చిన 3 రైతు వ్యతిరేక నల్ల చట్టాలను దేశంలోని రైతాంగం పోరాటం ద్వారా వెనక్కి తీసుకున్నట్టే తీసుకొని మళ్లీ వాటి అమలకు ప్రయత్నంకొనసాగిస్తుందనిఆరోపించారు. రైతులు పండించిన పంటకు మద్దతు ధర కల్పించకుండా రైతులను మోసం చేస్తుందన్నారు.గ్రామీణ ప్రాంతాలలో పేద ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడే విధంగా గత యూపీఏ ప్రభుత్వం తీసుకొచ్చిన ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ను తగ్గించి వ్యవసాయ కార్మికులను మోసం చేస్తుందన్నారు. సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కిన్నెర పోతయ్య, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు చిట్యాల రవిచంద్ర, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు ఒగ్గు సైదులు, గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు బొమ్మగాని వెంకటేశ్వర్లు, ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం మండల అధ్యక్షులు దుశర్ల మల్లయ్య, వ్యవసాయ కార్మిక సంఘం తదితరులు పాల్గొన్నారు.



## బీమా చెక్కు అందజేత

**యస్.వి.యల్.ఎన్ రావు,**

**మరిపెడ, విశాల భారతి:** రాజమ్మ మూలమరితండ గ్రామం మరిపెడ మండలం, మహబూబాబాద్ జిల్లా వాసి, ఇటీవల సహజంగా మరణించారు. పాలసీదారుడు ఇదివరకు తానంచర్ల బ్రాంచ్ తపాలా కార్యాలయంలో తపాలా శాఖ మూడవ పార్టీ అయినా బజాజ్ గ్రూప్ టర్మ్ లైఫ్ ఇన్సూరెన్స్ Rs.5000/రూపాయల ప్రీమియం తోటి పాలసీ ద్వారా పది లక్షల ప్రమాద బీమా పాలసీ చేసి ఉన్నారు. ఈ పాలసీ కు నామిని ఐనా పాలసీదారుని కుమారుడు వాంకుడోత్.వీరన్న గారికి పది లక్షల ప్రమాద బీమా చెక్కును శ్రీ. యస్. వి.యల్.ఎన్ రావు, తపాల శాఖ పర్యవేక్షకులు, వరంగల్ డివిజన్ గారి చేతుల మీదుగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తపాల శాఖ తరపున యల్. సైదా నాయక్, తపాలా శాఖ సహాయ పర్యవేక్షకులు, మహబూబాబాద్, సి.హెచ్. రవీందర్, బజాజ్ మేనేజర్ తెలంగాణ సర్కిల్, డి. సంపత్ కుమార్ బ్రాంచ్ మేనేజర్, బి. సునీత మేనేజర్ ఐ.పి.పి.బి మహబూబాబాద్ మరియు సుధాకర్ యస్. పి.యం, మరిపెడ యస్.వో,బి.ప్రశాంత్ మెయిల్ వర్సెస్, మహబూబాబాద్ సబ్ డివిజన్ మరియు బి. సుమన్, బి.పి.యం. తానంచర్ల బి.వో, బి.పి.యంలు మరిపెడ ఉప తపాల కార్యాలయ సిబ్బంది తదితరులు. పాల్గొన్నారు తానంచర్ల గ్రామం తరపున టి. జగిని లాలు నాయక్, సర్పంచ్ మూలమర్రి తండా, డి. శ్వేతా ఝాన్సీ, సర్పంచ్ తానంచర్ల, జి.అనితాదేవి ,ప్రధానోపాధ్యాయులు మరియు ఇతర గ్రామ పెద్దలు పాల్గొన్నారని శ్రీ యస్.వి.యల్.ఎన్ రావు, తపాలా శాఖ పర్యవేక్షకులు వరంగల్ డివిజన్ వారు ఒక ప్రకటనలో తెలియజేసినారు.



## దొంగల ముఠా అరెస్టు

**వివరాలు వెల్లడించిన తొర్రుర్ డీఎస్పీ వెంకటేశ్వర బాబు**

**మరిపెడ, విశాల భారతి:** ఆలయాల్లో వరుస దొంగతనాలకు పాల్పడుతున్న దొంగల ముఠాను తొర్రుర్ డివిజన్ పోలీసులు గురువారం పట్టుకున్నారు. కేసులకు సంబంధించిన వివరాలను తొర్రుర్ డీఎస్పీ వెంకటేశ్వర బాబు డీఎస్పీ కార్యాలయంలో వెల్లడించారు. నిందితుల వివరాలు నల్లగొండ జిల్లా నకిరేకల్ మండలం టీచర్స్ కాలనీకి చెందిన ఆవుల సంజీవ తండ్రి వెంకయ్య, నాగిళ్ల నాగరాజు, ఎడ్ల వెంకటమ్మ, ఎడ్ల పున్నమ్మ, నాగిళ్ల దుర్గ, గోపగాని రాజమ్మ, మొండికత్తి కులస్తులు అని, వీరు కూలీ నాలి చేసుకుంటూ, అది దొరకని సమయంలో పాతఇనుప సామాన్లు సేకరించి విక్రయిస్తూ ఊరూరు తిరుగుతుంటారనీ. దొంగిలించిన సొత్తును కేతపల్లి మండలం చింతల పుల్లారావు పాత ఇనుప సామాను కొనుగోలు షాపుకు విక్రయించే వారని తెలిపారు. వారికి రోజుకు రూ.200, రూ.300 వస్తుండేవనీ. కానీ ఆ డబ్బులు వారి అవసరాలకు సరిపోయేవి కాక పోవడంతో, సులభంగా డబ్బులు సంపాధించాలనే ఉద్దేశ్యంతో ప్లాస్టిక్ సామాన్లు, బీరుసీసాలు, వేరేందుకు వెళ్లె సమయంలో ఊళ్లలో తాళ్లం వేసి ఉన్న ఇళ్లలోని ఇత్తడి సామాన్లు, ఇనుప సామాన్లు, ఏమైనా ఉంటే వీటిని దొంగిలించుకు పోయేవారని డీఎస్పీ తెలిపారు. గతంలో పలు దొంగతనాలు చేయడంతో వీరి మీద నల్లగొండ జిల్లా, కేతిపల్లి పీఎస్ పరిధిలో, కట్టంగూరు పీఎస్ పరిధిలో, తుంగతూర్తి పీఎస్ పరిధిలో దొంగతనం కేసులు నమోదు అయి జైలుకు కూడ వెళ్లారనీ, మళ్లీ బయటకి వచ్చాకా అదే జిల్లాలో చేస్తే దొరికి పోతామని మహబూబాబాద్ జిల్లా దం తాలపల్లి, మరిపెడ, తొర్రూరు మండలాల వైపు దొంగతనాలకు పాల్పడ్డారనీ, గత ఏడాది జూన్ నుంచి తొర్రూరు మండలం మాటేడు శ్రీవేణుగోపాలస్వామి ఆలయం, పెద్దము ప్పారం వెంకటేశ్వరస్వామి ఆలయం, మరిపెడ మండలం గుండెపుడిలోని సీతారామాస్వామి ఆలయం, అమ్మాపురం సీతారామ స్వామి దేవాలయల్లో, మరిపెడ, ఎల్లంపేట గ్రామ శివారు, జమ్మికుంట తండాల్లోని 25కేవీ ట్రాన్స్ ఫార్మర్ ధ్వంసం చేసిన కాపర్ వైర్ దొంగిలించడం జార్గిందని డిఎస్పి తెల్పడం జరగింది. అదే గాక దంతాలపల్లి మండలం బీరిశెట్టిగూడెం గ్రామంలోని ఓ ఇంట్లో వీరు ఆరుగురు ఒక ముఠాగా ఏర్పడి ఆటో ట్రాలీ మహేంద్రా ఆల్ఫాఫస్ టీఎస్29టీ 0717లో వచ్చి పైన తెలిపిన నేరాలకు పాల్పడినట్లు డీఎస్పీ వెల్లడించారు. కాగా గురువారం ఉదయం తొర్రూరు మండలం అమ్మాపురం గ్రామంలో దొంగిలించిన ఇత్తడి దేవుడి వాహన విగ్రహాలను తీసుకెళ్తుండగా పోలీసు వారు అంబేద్కర్ సెంటర్ తొర్రూరు వద్ద వాహనాల తనిఖీలు చేస్తుండగా ముఠాను అరెస్టు చేసినట్లు తెలిపారు. వారి నుంచి 45కేజీ కాపర్ వైర్, మరిపెడ మండలం గుండెపుడిలో దొంగిలించిన గరుడ వాహనం 60కేజీలు, అశ్వ వాహనం 70కేజీ, ఆంజనేయస్వామి 40కేజీలు, ఇత్తడి గొడుకు 10కేజీలు, దివిటీలు 4కేజీలు, ఇత్తడి చెంబ్బులు 4కేజీలు వాహనాలు, తొర్రూరు మండలం అమ్మాపురం గ్రాము దేవాలయంలోనిహనుమంతుడి వాహనం 40కేజీలు, అశ్వవాహనం 40 కేజీలు, నగదు రూ.60,000 ఆటో ట్రాలీ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐ సత్యనారాయణ, ఎస్సైలు కె. జగదీష్, తహెర్ బాబా, రమేష్ పాల్గొన్నారు.





## రామన్నపేట వాసికి ఉత్తమ అవార్డు

**ఉత్తమ అవార్డు ఎంపిక పట్ల అభినందనలు తెలిపిన మిత్ర బృందం**

**రామన్నపేట, విశాలభారతి:** రాష్ట్రస్థాయిలో అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలలో అత్యున్నత ప్రతిభ కనబరిచిన ఫస్ట్ బెస్ట్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిగా వికారాబాద్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పల్వాన్ కుమార్ తెలంగాణ ప్రభుత్వ ఆరోగ్య కార్యదర్శి శ్రీమతి క్రిస్టినా మరియు ఆరోగ్య శాఖ కమిషనర్ ఆర్ వి కర్మన్ మరియు డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ డాక్టర్ రవీంద్ర నాయక్ లు అవార్డును గురువారం హైదరాబాద్ లోని హోటల్ ప్లాజా బేగంపేట్ లో అందుకోవడం జరిగింది. రామన్నపేట పట్టణ కేంద్రానికి చెందిన రిటైర్డ్ లెక్చరర్ బాల్తు నాగయ్య చిన్న కుమారుడైన డాక్టర్ పల్వాన్ కుమార్ రాష్ట్రస్థాయిలో ఉత్తమ అవార్డు అందుకోవడం పట్ల సర్పంచ్ గోదాసు శిరీషా పృథ్వీరాజ్, ఎంపీటీసీ ఎండి రేహాన్, మిత్ర బృందం ఎండి తఖియెద్దీన్, ఆమంచ యాదగిరి, గ్రామ పుర ప్రముఖులు తదితరులు అభినందనలు తెలిపారు.



## అసాంఘిక కార్యకలాపాలకు చెక్

- 21 దాబా హోటల్స్ పై పోలీసుల ఆకస్మిక రైడ్
- పూర్తి సమాచారం తో రైడ్స్, మద్యం బాటిళ్లు సీజ్, కేసులు నమోదు

**సూర్యాపేట, విశాలభారతి:** సీసీఎస్ పోలీసు, స్థానిక పోలీసుల అధ్వర్యంలో బుధవారం రాత్రి సూర్యాపేట రూరల్, సూర్యాపేట పట్టణం, చివ్వెంల పోలీసు స్టేషన్ ల పరిధిలో జాతీయ రహదారి వెంట ఉన్న దాబా హోటల్స్ పై జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే ఐపిఎస్ ఆదేశాల మేరకు ఆకస్మికంగా రైడ్స్ నిర్వహించడం జరిగినది. మద్యం అమ్మకాలు, అక్రమ సిట్టింగులు, అసాంఘిక కార్యకలాపాల పూర్తి సమాచారం మేరకు 21 దాబా హోటల్స్ పై తనిఖీలు నిర్వహించి మద్యం సేవిస్తున్న మందు బాబులను, అమ్మకాలు చేస్తున్న యజమానులను గుర్తించి చేసిఅదుపులోకి తీసుకోవడం జరిగినది, మద్యం బాటళ్లు సీజ్ చేసి 11 దాబాల పై కేసుల నమోదు చర్యలు తీసుకోవడం జరిగినది. జాతీయ రహదారి పై అసాంఘిక చర్యలను అదుపు చేయడం, రోడ్డు వెంట భద్రత కల్పించడం, రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా చర్యలు తీసుకున్నట్లు,రైడ్స్ నిర్వహించినట్లు పోలీసు అధికారులు తెలిపినారు. ఇలాంటి చర్యలకు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవు అని హెచ్చరించారు

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS
vishalabharathi Telugu Daily
www.vishalabharati.com
epaper:vishalabharati.com
జనరల్ న్యూస్
5
శుక్రవారం,
26.01.2024
హైదరాబాద్



## సబ్ స్టేషన్‌లకు మోక్షం

**గంగసానియల్లా రెడ్డి**

**మట్టంపల్లి, విశాలభారతి :** గతంలో బక్కమంతుల గూడెం గ్రామం పెండింగ్ లో ఉన్న 33/11 కెవి సబ్ స్టేషన్ పై సమీక్ష చేసి సబ్ స్టేషన్ నిర్మాణానికి అవసరమైన భూమిని కేటాయించారు మరో పది రోజుల్లో టెండర్ ప్రకియ పూర్తి చేసి పనులను ప్రారంభించి నాలుగు నెలల్లో సబ్ స్టేషన్ ని రైతులకి అందుబాలోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు మంత్రి అయిన అతి కొద్ది రోజులలో మన గ్రామ రైతుల సమస్యలపై చొరవ తీసుకోవడం వలన మన గ్రామ రైతుల విద్యుత్ సమస్యలు తొలగిపోనున్నాయి. మంత్రిగా ఎన్నికైన అతి కొద్ది రోజులలో మన రైతుల సమస్యలు తీరవడానికి కృషి చేస్తున్నందుకు మంత్రి ఉత్తమ్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియాచేసినవారిలో గంగ సాని యల్లారెడ్డి,, గోవింద రెడ్డి మరియు బకమంతుల గూడెం కాంగ్రెస్ పార్టీ నాయకులు,రైతులు పాల్గొన్నారు.

# ఓటు మన జన్మ హక్కు

- ఓటు ఆవశ్యకత పై అవగాహన కలిగిఉండాలి
- యువత చేతుల్లో దేశ భవిష్యత్
- జిల్లాకు అవార్డు రావడం అభినందనీయం
- జిల్లా జడ్జి జి. రాజగోపాల్.



**సూర్యాపేట, విశాలభారతి:** యువత దేశ భవిష్యత్ అని అర్హులైన యువత ఓటరుగా నమోదు కావాలని జిల్లా జడ్జి జి. రాజగోపాల్ అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో 14 జాతీయ ఓటరు దినోత్సవం సందర్బంగా కలెక్టరేట్ సమావేశ మాందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా ఎస్.పి రాహుల్ హెగ్డే, అదనపు కలెక్టర్లు సి.హెచ్. ప్రియాంక, ఏ. వెంకట్ రెడ్డి లతో కలసి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ 1950 జనవరి 25న భారత ఎన్నికల సంఘం ఏర్పడిన రోజుకు గుర్తుగా జాతీయ ఓటరు దినోత్సవంగా నిర్వహించుకోవడం జరుగుతుందని తెలిపారు. యువత చేతిలో దేశ భవిష్యత్ ఉందని, అర్హులైన యువత ఓటరుగా నమోదు కావాలని పిలుపునిచ్చారు. ఓటు ఒక వజ్రాయుదమని ఓటు ఆవశ్యకత పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఓటు వేయడం మన ప్రధమ హక్కుగా భావించాలని, ఎన్నికల్లో ఓటు ద్వారా నిజాయతీ, నిబద్దత గల మంచి నాయకుడిని ఎన్నుకోవడం తో ఎంతో అభివృద్ధి జరుగుతుందని అన్నారు. 2023లో జరిగిన శాసన సభా ఎన్నికల్లో యువత ఓటరుగా నమోదు తో ఓటింగ్ శాతం మరింత పెరిగిందని అన్నారు. జిల్లాలో గత శాసన సభాఎన్నికలు విజయవంతంగా నిర్వహించడంతో జిల్లాకు అవార్డు రావడంతో జిల్లా యంత్రాంగానికి ఈ సందర్బంగా అభినందించారు. జిల్లా ఎస్.పి. రాహుల్ హెగ్డే , అదనపు కలెక్టర్లు సి.హెచ్. ప్రియాంక, ఏ. వెంకట్ రెడ్డి మాట్లాడుతూ గత శాసన సభా ఎన్నికల నేపథ్యం లో యువత ఓటింగ్ శాతం గణనీయంగా పెరిగిందని, పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో ఓటరు చైతన్య కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని అన్నారు. తదుపరి జిల్లా జడ్జి యువతకు ఎపిక్ కార్డులు, వృద్ధులకు శాలువాలతో సన్మానం అలాగే ముగ్గులు, కబడ్డీ పోటీలలో పాల్గొన్న వారికి ప్రశంశ పాత్రలు అందచేశారు. కార్యక్రమంలో ట్రైనీ ఐపీఎస్ రాజేష్ మీనా ,ఇంచార్జ్ ఆర్.డి.ఓ కృష్ణయ్య, తహశీల్దార్ శ్యామ్ సుందర్ రెడ్డి, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## సహకార సంఘాన్ని అభివృద్ధి చేస్తాం

**చిట్యాల, విశాలభారతి:** వెలిమినేడు సహకార సంఘాన్ని మరింత అభివృద్ధి చేస్తానని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. వెలిమినేడు పిఎసిఎస్ చైర్మన్ గా ఏనుగు రఘుమారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికై గురువారం రోజు చైర్మన్ ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా సహకార అధికారి కిరణ్ కుమార్ చైర్మన్ తో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ చిన్న వయసులోనే పిఎసిఎస్ చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నికవ్వడం అభినందనీయమని అన్నారు. రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ రైతులకు సమస్యలు రాకుండా ఎరువులను అందిస్తూ సహకార సంఘాన్ని జిల్లాలోనే ఉత్తమ సహకార సంఘం గా అభివృద్ధి చెందేలా చేయాలని తెలిపారు. సహకార సంఘం అభివృద్ధికి తన సహకారం ఎప్పుడూ ఉంటుందని ఎరువుల నిల్వకు గోదాం నిర్మాణానికి కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిసిఓ కిరణ్ కుమార్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ బొంతల అంజిరెడ్డి, మాజీ పిఎసిఎస్ చైర్మన్ డైరెక్టర్ పిషాటి భీష్మారెడ్డి, సర్పంచ్ దేశబోయిన మల్లమ్మ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు లక్ష్మీ నరసింహ, ఏఎంసీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, డైరెక్టర్లు, సర్పంచులు ఎంపిటిసిలు వివిధ హోదాలను ఉన్న నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకలు

**దేవరుప్పుల, విశాలభారతి:** మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో జాతీయ ఓటరు దినోత్సవం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ రాపోలు ప్రభాకర్ ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని..డబ్బు,మద్యం,మొదలగు ప్రలోభాలకు లొంగకుండా ఓటు ద్వారా మంచి వ్యక్తిని ఎన్నుకోవాలని, మంచి వ్యక్తి ఎన్నిక అయినప్పుడే సుపరిపాలన సాధ్యమవుతుందని, విద్యార్థులు ఓటు పట్ల చైతన్యం పొంది ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. అనంతరం కళాశాల నుండి దేవరుప్పుల ప్రధాన చౌరస్తా వరకు ఓటరు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు భాస్కర్,అరుణాకర్,రాధిక,చైతన్య,హరిత కుమారి, రహీమూన్నీసా, శశిధర్, భవానీ, ఉదయ్ కుమార్, శ్రీనివాస్,సుమ తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్‌ను కలిసిన తిరుమలేష్



**శేరిలింగంపల్లి,విశాలభారతి:** మాజీ మంత్రి,బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావును శేరిలింగంపల్లి నియోజకవర్గ పార్టీ సీనియర్ నాయకులు గుర్ల తిరుమలేష్ గురువారం తెలంగాణ భవన్లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తిరుమలేష్ మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో శేరిలింగంపల్లి నియోజకవర్గంలో చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి గెలుపు కోసం పార్టీ నాయకులు కార్యకర్తలు కష్టపడి పనిచేసి గెలిపించుకుంటామని కేటీఆర్ తో పార్టీ ముఖ్య నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, కష్టపడి పనిచేసి రంజిత్ రెడ్డిని గెలిపించుకుంటామని కేటీఆర్ కు తెలిపారు. కేటీఆర్ సానుకూలంగా స్పందించి రాష్ట్రంలోని శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధిలో అగ్రగామిగా తీర్చిదిద్దామన్నారు.రానున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరు చేవెళ్ల ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి గెలుపు కోసం సైనికుడిలా కష్టపడి పని చేసి భారీ విజయాన్ని చేకూర్చాలని సూచించారు.



## విద్యార్థులచే ఓటర్ల దినోత్సవం

**దేవరుప్పుల, విశాలభారతి :** ఎన్నికల ప్రక్రియలో ఓటు వేయడానికి యువతను ప్రోత్సహించేందుకు జనవరి 25న జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని జరుపుకుంటారు. అందులో భాగంగానే దేవరుప్పుల మండలకేంద్రంలోని జనగామ సూర్యాపేట రహదారి చౌరస్తాలో జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాల విద్యార్థి,విద్యార్థినిలచే ర్యాలీ,మానవహారం నిర్వహించి,ప్రతిజ్ఞ చేయించిన దేవరుప్పుల మండల తహసిల్దార్ హుస్సేన్.పాల్గొన్న ఎంపిపి బస్వ సావిత్రి,ఆర్ఐ రాజు,తోటకూరి పాండు కృష్ణ, ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు ఉన్నారు.




## రోడ్డు భద్రతపై అవగాహన

**చిట్యాల, విశాలభారతి:** పట్టణంలో ఉన్న గ్రీన్ గ్రోవ్ పాఠశాల విద్యార్థులకి రోడ్డు భద్రత పై అవగాహన కార్యక్రమంలో భాగంగా రోడ్డుపై భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం వాహనదారులకు భద్రతా నియమావళి పై విద్యార్థులు రోడ్డు నియమాలు పాటించకపోతే ఎటువంటి ప్రమాదాలు ఎదురవుతాయో వాటి నుండి ఎలా కాపాడుకోవాలో పలు సూచనలను చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎస్సై ఇరుగు రవి కుమార్ పాల్గొని మాట్లాడుతూ మాట్లాడుతూ విద్యార్థి దశలోని రోడ్డు భద్రత పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందని భవిష్యత్తులో ప్రతి ఒక్కరు రోడ్డు ప్రమాదాలను జరగకుండా రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండాలని ప్రతి విద్యార్థి రోడ్డు ప్రమాదాలు జరగకుండా తమ వంతు అవగాహన సూచనలను తల్లిదండ్రులకు, చుట్టుపక్కల ఉన్న ప్రజలకు తెలియజేసి రోడ్డు ప్రమాదాల నిర్మూలనకు తమ వంతు సాయం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ బండి వీణ అనిల్ కుమార్ రెడ్డి, పాఠశాల డైరెక్టర్ జూలకంటి వేణుగోపాల్ రెడ్డి, ఏవోపోల గోవర్ధన్, పీఈటి గంగాపురం రాము, ఉపాధ్యాయులు బాలగోని లింగయ్య, రంగినేని అనిత, మహమ్మద్ ఫరీద్, వేలుపెల్లి చంద్రశేఖర్, ఉమారాజు, మధు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## సంక్షేమ కమిటీ ఎన్నిక

**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:** తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని 23వార్డు లక్ష్మి నగర్ కాలనీ పెద్దలు మాజీ ఎంపీటీసీ సుజాత మోహన్ నాయక్, రాగ్య నాయక్, రాజు నాయక్, సమక్షంలో నూతన సంక్షేమ సంఘం ఏకగ్రీవంగా ఎన్నికైంది. గౌరవ అధ్యక్షుడిగా దేశ్య నాయక్, అధ్యక్షుడిగా శంకర్ నాయక్, ఉపాధ్యక్షుడిగా శ్రీరాములు,హన్య,లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి లచ్చు నాయక్, ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీ సంక్షేమం కోసం నూతన కార్యవర్గం కృషి చేస్తుందన్నారు. సీసీ రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు శ్రీను నాయక్, దేసు, బాలు, భురో, వెంకట్రాం, టైలర్ శ్రీను, గోపాల్, సోమ్లా, రవీ, లచ్చిరాం, రఘు, సామెల్,తదితరులు పాల్గొన్నారు.



## దేవరుప్పుల నుండి బిఎల్ఎ సమావేశానికి

**దేవరుప్పుల, విశాలభారతి:** ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ముఖ్య అతిథిగా ఎల్బీ స్టేడియం,హైదరాబాద్ లో రాష్ట్ర స్థాయి కాంగ్రెస్ పార్టీ 'బూత్ లెవెల్ ఏజెంట్స్'(బిఎల్ఎ) సమావేశం నిర్వహించనున్నారు. అందులో భాగంగానే మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో దేవరుప్పుల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి గౌడ్ ఆధ్వర్యంలో నాయకులు ప్రజాప్రతినిధులు, దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, బూత్ స్థాయి ఏజెంట్లు సమావేశానికి బయలుదేరారు.



## ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని బీహెచ్ఈఎల్ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ పూలపల్లి వెంకటరమణ, ప్రిన్సిపాల్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల,చంచల్ గూడ గారు విచ్చేశారు. స్థానిక జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అమ్తుల్ రహీం గజాలా అధ్యక్షత జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి డాక్టర్ వెంకటరమణ హాజరై మాట్లాడారు. జాతీయ ఓటరు దినోత్సవ ప్రధాన ఉద్దేశ్యం, యువత ఎన్నికల ప్రక్రియలో పాల్గొనటం,అర్హులైన ఓటరు తమ ఓటు ను నమోదు చేసి, ఓటుహక్కు ప్రాథమిక హక్కుగా అవగాహన కల్పించడమే దీని ప్రధాన ఉద్దేశ్యం అన్నారు. 2011 సంవత్సరము నుండి 'జాతీయ ఓటర్స్ డే' అవగాహన కార్యక్రమాన్ని ఎన్నికల సంఘం స్థాపనకు గుర్తుగా జనవరి 25 నాడు ప్రతి సంవత్సరం ఒక నినాదంతో ఎన్నికల నిర్వహిస్తున్నారన్నారు.ఈ సంవత్సరపు నినాదం 'ఓటింగుకు మించినది మరేదీ లేదు నేను తప్పకుండా ఓటుహక్కును వినియోగించుకుంటాను'. 'ఓటుహక్కును వినియోగించుకునే రోజు భారతదేశం ప్రజాస్వామ్యాన్ని జరుపుకొనే రోజు' అని అనడంలో సందేహం లేదని తెలిపారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు,విద్యార్థిని విద్యార్థులు,ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు జనార్ధన్,పాలం శ్రీను, శివరామకృష్ణ,అమ్మయ్య చౌదరి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పాల్గొన్న వారందరి చేత ఓటరు ప్రతిజ్ఞ చేయించారు.





## మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తాం

**ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ**


**శేరిలింగంపల్లి,విశాలభారతి:** శేరిలింగంపల్లి నియోజకవర్గంలో మౌలిక వసతులకు పెద్దపీట వేస్తున్నామని ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు. శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని సెంట్రల్ పార్క్ ఫేస్ 2 కాలనీలో 1కోటి రూపాయల అంచనావ్యయంతో నూతనంగా చేపట్టిన సీసీ రోడ్డు ను స్థానిక కార్పొరేటర్ నాగేందర్ యాదవ్ తో కలిసి ప్రారంభించారు. తమ కాలనీలో రోడ్లు వేసిన ఎమ్మెల్యే గాంధీ కార్పొరేటర్ నాగేందర్ యాదవ్ లకు స్థానిక కాలనీలో వాసులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోకజకర్గంను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన,అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. కాలనీలో అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని,పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టామని, నాణ్యత విషయంలో ఎక్కడ రాజీ పడకూడదని,ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామని,అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్,నాయకులు ప్రసాద్ ,రామకృష్ణ రెడ్డి,పురం విష్ణు వర్ధన్ రెడ్డి,గోపాల్ యాదవ్,సెంట్రల్ పార్క్ ఫేస్ 2 కాలనీ వాసులు రమణి, భాస్కర్ రెడ్డి,రామకృష్ణ,బాబు రావు,బుపేశ్వర్ రావు, రాధ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



## సమిష్టి సహకారంతో గ్రామాల అభివృద్ధి

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**పటాన్ చెరు,విశాలభారతి:** ప్రజలు, ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో ప్రతి గ్రామాన్ని అభివృద్ధికి ప్రతీకగా తీర్చిదిద్దుతున్నామని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్ చెరు మండల పరిధిలోని రుద్రారం గ్రామంలో ఒక కోటి 76 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనం, మహిళా సమాఖ్య భవనం, అంబేద్కర్ యువజన సంఘం, బుడగ జంగాల సంక్షేమ సంఘం భవనాలను స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పటాన్ చెరు నియోజకవర్గం వ్యాప్తంగా ప్రభుత్వం అందించే నిధులతో పాటు పరిశ్రమల సహకారంతో గ్రామ పంచాయతీల భవనాలతో పాటు అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. అతి త్వరలో రుద్రారం గ్రామంలో లాటిక్రేట్ సంస్థ సౌజన్యంతో 10 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ఆధునిక వసతులతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భవనాన్ని నిర్మించబోతున్నట్లు తెలిపారు. గత పది సంవత్సరాల కాలంలో నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధికి ఆదర్శంగా తీర్చిదిద్దామని, రాబోయే రోజుల్లో ప్రస్తుత ప్రభుత్వ సహకారంతో మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని తెలిపారు. రుద్రారంలో నూతన భవనాల నిర్మాణాలకు ఒక కోటి 16 లక్షల రూపాయలు కేటాయించిన ఎంఎస్ఎన్ పరిశ్రమకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుష్మా శ్రీ వేణుగోపాల్ రెడ్డి, జెడ్పిటిసి సుప్రజా వెంకట్ రెడ్డి, గ్రామ సర్పంచ్ సుధీర్ రెడ్డి, ఎంపీటీసీలు మన్నె రాజు, హరిప్రసాద్ రెడ్డి, ఎంపీడీవో బన్సీలాల్, పంచాయతీరాజ్ డీఈ సురేష్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాండు, సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, గ్రామ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## గ్రామపంచాయతి కార్యాలయంలో దొంగలు

**విశాలభారతి, కొత్తూరు:** నందిగామ మండలంలోని చాకలి ధనీ గుట్ట తండా గ్రామపంచాయతీలో బుధవారం రాత్రి దొంగలు పడ్డారు. కార్యాలయానికి వేసిన తాళాలు పగలగొట్టి గ్రామ కార్యదర్శి లోపల బీరువా పగలగొట్టారు. ఈ సంఘటన విషయమై పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస చారి నందిగామ పోలీసులకు ఫిర్యాదు చేశారు.నందిగామ సీఐ ప్రసాద్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.




# విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

**రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర**

**శేరిలింగంపల్లి,విశాలభారతి:**విద్యార్థులు చదువుతోపాటు ఆటల్లోను రాణించి ప్రతిభ కనబరచాలని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అన్నారు. గురువారం సంస్కృతి గ్రూప్ అఫ్ స్కూల్స్ నిర్వహించిన ఆన్యూవల్ స్పోర్ట్స్ డే కార్యక్రమానికి కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ తో కలిసి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అతి తక్కువ ఫీజులతో,విద్య రంగంలో ఎనలేని కృషి చేస్తున్న సంస్కృతి గ్రూప్ అఫ్ స్కూల్స్ చైర్మన్ మంగళరావు లక్ష్మణ్ కి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.ఆన్యూవల్ స్పోర్ట్స్ డే కార్యక్రమమలో భాగంగా చిన్నారులు కోకో, కబడ్డీ, తదితర ఆటల పోటీలను నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు.అంతరం స్కూల్ యాజమాన్యం రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర కార్పొరేటర్ హమీద్ పటేల్ ను సన్మానించారు.ఈ కార్యక్రమంలో అడ్వకేట్ లవంగాల అనిల్ కుమార్, కొండాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ జనరల్ సెక్రటరీ పెరుక రమేష్ పటేల్, డివిజన్ బీఆర్ఎస్ పార్టీ యూత్ నాయకులు కచ్చావా దీపక్ తదితరులు పాల్గొన్నారు.



# పనుల్లో నాణ్యత పాటించాలి

**కార్పొరేటర్ లచ్చిరెడ్డి.**

**ఎల్బీనగర్ ,విశాలభారతి:** బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని గాయత్రీ నగర్ బ్యాంక్ కాలనీలో జరుగుతున్న భూగర్భ డ్రైనేజీ పనులను డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి పర్యవేక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాలనీలోని ప్రతి సమస్య త్వరలోనే పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స మేనేజర్ సిరివెన్నెల,కాలనీ అధ్యక్షురాలు సరస్వతి, ప్రధాన కార్యదర్శి ఉపేందర్, వైస్ ప్రెసిడెంట్ రవీందర్ గుప్తా, జాయింట్ సెక్రటరీ మధు, రమేష్ , కార్యవర్గ సభ్యులు మనోహర్, బిక్షమయ్య, కాలనీ సభ్యులు లక్ష్మీపతి, శేఖర్, అంజిరెడ్డి, యాదిరెడ్డి, బాలకృష్ణ, పద్మ, వాణి, రుక్మిణి, కృష్ణకుమారి, కుమారి మరియు పార్టీ డివిజన్ ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# కూచిపూడి నృత్యంలో ప్రదీక్షకు నేషనల్ అవార్డు

**రూ.10,000 బహుమతిగా అందించిన ఎమ్మెల్యే, కార్పొరేటర్**

**కూకట్ పల్లి, విశాలభారతి:**ఎల్లమ్మబండ పరిధిలోని రాజీవ్ గాంధీ నగర్ లో నివాసం ఉంటున్న చిన్నారి ప్రదీక్ష, కుమారి ప్రణవి నేతృత్వంలో మానస డాన్స్ ఆఫ్ అకాడమీ తరపున అండమాన్ లో కూచిపూడి నృత్యం అభినయించి నృత్య ప్రదర్శన ద్వారా నేషనల్ అవార్డు సాధించిన సందర్భంగా చిన్నారి ప్రదీక్షకు కూకట్ పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు మరియు ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ అభినందించారు. భారతీయ కూచిపూడి నృత్యాన్ని దేశవిదేశాలకు వ్యాపించేలా అభినయించి తల్లితండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. అనంతరం కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్ చిన్నారికి ఎమ్మెల్యే కృష్ణారావు చేతులమీదుగా రూ. 10,000 బహుమతిగా అందించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సమ్మారెడ్డి, వాసుదేవరావు, పోశెట్టిగౌడ్, మహిళా అధ్యక్షురాలు రాజ్యలక్ష్మి, వల్లి రమణ తదితరులు పాల్గొన్నారు.



# భవననిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి.

**శేరి సతీష్ రెడ్డి ని కలిసిన భవన నిర్మాణ సంఘం**

**కూకట్ పల్లి, విశాలభారతి:**కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డిని గురువారం కె పి హెచ్ బీ కాలనీ బాలాజీ ఎన్ క్లేవ్ లోని వారి నివాసంలో విజయ భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు శేరి సతీష్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం కార్మికుల కష్టసుఖాలు ఆయన తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కార్మిక ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు కొన్ని సమస్యలు ఉన్నాయని, నిర్మాణ సమయంలో కార్మికులు ప్రాణాలు కోల్పోతే వారిని పట్టించుకునే వారే లేరని సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని, భవన నిర్మాణ కార్మికుల సమస్యలు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ దృష్టికి తీసుకెళ్లి సమస్యలకు పరిష్కారం చూపుతామని శేరి సతీష్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయ భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు కే రవి, ఉపాధ్యక్షుడు యన్ శ్రీను, మరో ఉపాధ్యక్షుడు బి బాలాజీ, సెక్రటరీ కే పరశురాం, జాయింట్ సెక్రటరీ కే ఆది బాబు, కే శేఖర్, కోశాధికారి జి గోపి, ఏ దుర్గారావు, కే వెంకటేశ్వరరావు, జి అనిల్, వై మోహన్, యస్ వెంకటేశ్వర్లు, పి కుమార్, బి శంకర్, తో పాటు భవన కార్మికులు పాల్గొన్నారు.

# భారతదేశంలో శక్తివంతమైన ప్రజాస్వామ్యం

**ప్రొఫెసర్ ఎస్.డీ.రావు**






**పటాన్‌చెరువిశాలభారతి:**భారతదేశం శక్తివంతమైన ప్రజాస్వామ్య దేశమని, చట్టబద్ధ పాలన, రాజ్యాంగ ఆధిపత్యం, నిష్పాక్షిక, అందుబాటులో ఉండే న్యాయ వ్యవస్థ వంటి ప్రధాన స్తంభాలపై నిలిచిన రాజ్యాంగం దాని సొంతమని నల్సార్ విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ శ్రీకృష్ణదేవరావు చెప్పారు. భారత గణతంత్ర దినోత్సవంలో భాగంగా, 'రాజ్యాంగం, సామాన్యుడిపై దాని ప్రభావం' అనే అంశంపై గురువారం ఆయన గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ (జీఎస్ హెచ్ఎస్)లో ఆతిథ్య ఉపన్యాసం చేశారు. రాజ్యాంగాన్ని ప్రతి పౌరుడూ చదవాల్సిన ఆవశ్యకతను ఆయన నొక్కిచెబుతూ, ముందుగా రాజ్యాంగాన్ని ఆకళింపు చేసుకుని, అందులో పొందుపరచిన ప్రాథమిక హక్కులు, నిర్దేశక సూత్రాలను అర్థం చేసుకుని, మనదైన ఒక అభిప్రాయానికి రావొచ్చని ప్రొఫెసర్ రావు సూచించారు. సామాన్య పౌరులు న్యాయస్థానాలను ఆశ్రయించడానికి, వారి ఫిర్యాదులను పరిష్కరించడానికి ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పీఐఎల్) యొక్క ప్రాముఖ్యతను వివరించారు. భారత రాజ్యాంగం ఏడు ఆలోచనలు, లక్ష్యాలు, రాజ్యాంగ రూపకల్పన, ప్రవేశిక, ప్రాథమిక హక్కులు, ఆదేశిక సూత్రాలు, ప్రాథమిక విధులు, రాజ్యాంగ మార్పుల గురించి ఆయన విడమరిచి చెప్పారు. భారత రాజ్యాంగం సజీవ పత్రమని, స్వాతంత్ర్య పోరాట విలువలను ప్రతిబింబిస్తూ న్యాయమైన, స్వేచ్ఛాయుత సమాజాన్ని సృష్టించేందుకు కృషి చేస్తోందన్నారు. కేశవానంద భారతి, మేనకా గాంధీ, అయోధ్య తీర్పు వంటి పలు మెలురాళ్ల వంటి కేసులను ఉటంకిస్తూ, న్యాయవ్యవస్థ, సమాఖ్యవాదం, భారత రాజ్యాంగ పరిణామాలను డాక్టర్ శ్రీకృష్ణదేవరావు వివరించారు. రాజ్యాంగం యొక్క డైనమిక స్వభావాన్ని, సామాజికరాజకీయ, ఆర్థిక సందర్భాలలో దానిని అర్థం చేసుకోవడం యొక్క ప్రాముఖ్యతలను ఆయన నొక్కిచెప్పారు. దీనితో పాటు, రాబోయే సంవత్సరాలలో ఉన్నత విద్య, అంతర్జాతీయకరణ, విద్యారంగాన్ని రూపొందించ డంలో సాంకేతికత పాత్ర, భవిష్యత్తులో సంభవించనున్న మార్పులను ఏకరువు పెట్టారు. గీతం గ్రంథాలయం ఉంచమని సూచిస్తూ, రాజ్యాంగ ప్రతులను ప్రొఫెసర్ శ్రీకృష్ణదేవరావు విరాళంగా ఇచ్చారు. పొలిటికల్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జీఎస్ హెచ్ఎస్ డైరెక్టర్ ప్రొఫెసర్ సన్నీ జి.జోస్ స్వాతోపన్యాసం చేసి, అతిథిని సత్కరించారు. రాజ్యాంగాన్ని ప్రతి పౌరుడూ చదవాల్సిన ఆవశ్యకత, భారత రాజ్యాంగం పరిణామం, భారతదేశంలో విద్య, దాని భవిష్యత్తు వంటి పలు అంశాలను సృజిస్తూ సాగిన ఆలోచనాత్మక ప్రసంగం విద్యార్థులు, అధ్యాపకులందరినీ ఆకట్టుకుంది.



# ఈ నెల 31న తెల్లాపూర్ లో గద్దర్ విగ్రహావిష్కరణ

**విగ్రహావిష్కరణ సభ పోస్టర్, కరపత్రం ఆవిష్కరణ**



**పటాన్ చెరు(తెల్లాపూర్),విశాలభారతి:** ఈనెల 31న తెల్లాపూర్ మున్సిపాలిటీలో ప్రజాయుద్ధ నౌక గద్దర్ విగ్రహావిష్కరణ చేస్తున్నట్టు అఖిలపక్షం నాయకులు తెలిపారు. మున్సిపల్ పరిధిలోని ఇంద్రనగర్ చౌరస్తా వద్ద ఏర్పాటు చేస్తున్న గద్దర్ విగ్రహం స్థలం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో విగ్రహ ఆవిష్కరణ సభ పోస్టర్ కరపత్రాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో కొల్లూరి సత్తయ్య, బాలయ్య, కుమార్గౌడ్, కొల్లూరి భరత్, మల్లేపల్లి బుచ్చిరెడ్డి, దేవేందర్ యాదవ్, కవి, రచయిత పసునూరి రవీందర్, అరుణ్ గౌడ్, తదితరులు మాట్లాడారు. కొందరు గద్దర్ విగ్రహం ఏర్పాటుకు అడ్డుకుంటున్నారని, ఎట్టి పరిస్థితుల్లో విగ్రహాన్ని ఏర్పాటు చేసి తీరుతామని చెప్పారు. రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి బట్టి విక్రమార్క చేతుల మీదుగా ఈ నెల 31న గద్దర్ విగ్రహాన్ని ఆవిష్కరింపచేస్తామని తెలిపారు. ప్రజాయుద్ధ నౌక గద్దర్ పాటలతోనే తెలంగాణ వచ్చిందని, గద్దర్ గళాన్ని దేశమంతా వ్యాప్తి చేసే విధంగా తెల్లాపూర్లో గద్దర్ కళా విజ్ఞాన కేంద్రాన్ని నిర్మిస్తామని అన్నారు. పాట కోసం 50 ఏళ్లు జీవితాన్ని దారపోసిన గద్దర్కు కృతజ్ఞతగా ఆయన పాటకు పట్టాభిషేకం జరగాల్సిన అవసరముందన్నారు. తెల్లాపూర్తో గద్దర్కు ఉన్న అవినాభావ సంబంధానికి గుర్తుగా ఇక్కడ స్మృతి వనం నిర్మిస్తామని వారు ప్రకటించారు. ఈ సమావేశంలో కవి, అరుణ్ గౌడ్, రవి తదితరులు పాల్గొన్నారు.





# గంజాయి మత్తులో యువత

**ఆర్మూర్, విశాల భారతి:**చదువుకునే విద్యార్థులు.. ఉన్నత విద్య, ఉద్యోగాలు సాధించాల్సిన యువత.. గంజాయి, డ్రగ్స్ కు అలవాటు పడి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు. కన్న తల్లిదండ్రుల ఆశలను వమ్ము చేస్తున్నారు. గంజాయి కి యువత బానిసగా మారడంతో పట్టణాలలో, పల్లెలలో విచ్చలవిడిగా గంజాయి అమ్మకాలు జరుగుతున్నాయని ప్రజలు జోరుగా చర్చించుకుంటున్నారు. గంజాయికి యువతను బానిసలుగా చేయడంలో కొన్ని బృందాలు రంగంలోకి దిగినట్లు తెలుస్తుంది. పొరుగు రాష్ట్రమైన మహారాష్ట్ర, విశాఖపట్నం నుండి అక్రమంగా రవాణా చేసుకొని యువతకు చేరవేస్తున్నారు. ఉమ్మెడ, పంచగూడ బ్రిడ్జి నుండి గుట్టు చప్పుడు కాకుండా రాత్రివేళలో గంజాయి రవాణా జరుగుతుందని సమాచారం. అదేవిధంగా పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేసినప్పటికీ గంజాయి రవాణాను అడ్డుకోవడంలో విఫలమైనట్లు తెలుస్తుంది. వాహనాల తనిఖీ చేస్తుండగా బుధవారం నందిపేట్ మండల కేంద్రంలోని వివేకానంద చౌరస్తా వద్ద 3.5 కిలోల గంజాయి రవాణా చేస్తున్న వ్యక్తి దొరకడంతో నిజామాబాద్ జిల్లా ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. కాగా దాదాపు 80 శాతం మంది యువత గంజాయి, డ్రగ్స్, మద్యం వంటివి ఎక్కువ తీసుకుంటున్నట్లు సమాచారం. గంజాయి వ్యాపారం చేసేవారు దాదాపు 30 ఏళ్ల లోపు యువకులే కావడం గమనార్హం. ఇకనైనా యువతను కాపాడడానికి పోలీసులు గంజాయి రవాణా పై నిఘా పెంచి అక్రమ రవాణాను అడ్డుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.



# బూత్ కన్వీనర్ల సమావేశానికి తరలిన కాంగ్రెస్ నాయకులు

**సైదాపూర్, విశాల భారతి:**మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ఆధ్వర్యంలో ఈరోజు నిర్వహించనున్న కాంగ్రెస్ పార్టీ బూత్ కన్వీనర్ల సమావేశానికి బయలుదేరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దొంత సుధాకర్, జిల్లా కాంగ్రెస్ నాయకులు గుండారపు శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మిట్టపల్లి కిష్టయ్య, వీరబోని సదానందం, మీస బీరయ్య, బొద్దుల తిరుపతి, మారుపాక తిరుపతి, దస్తగిరి పాల్గొన్నారు.



# కాంగ్రెస్ బూత్ లెవెల్ కన్వీనర్ల సమావేశం సక్సెస్

**టిపిసిసి జనరల్ సెక్రెటరీ జెరిపేటి జైపాల్**

**శేరిలింగంపల్లి,విశాలభారతి:**పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు తెలంగాణాలో అత్యధిక ఎంపీల విజయం కోసం ఎల్. బి స్టేడియంలో నిర్వహించిన బూత్ లెవెల్ కన్వీనర్ ల శిక్షణా శిబిరం సమావేశంకు ముఖ్య అతిథిగా హాజరైన కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే బూత్ లెవెల్ ఏజెంట్ల కి దిశానిర్దేశం చేశారు.నేటి రాజకీయ పరిస్థితుల్లో ప్రతీ ఓటు కీలకమే కనుక ప్రతీ బూత్ లెవెల్ కన్వీనర్లు అంకిత భావంతో పని చేయాలని కోరారు.రాహూల్ గాంధీ రెండో విడత పాదయాత్రతో కాంగ్రెస్ పార్టీకీ దేశవ్యాప్తంగా పూర్వ వైభవం రావడం మంచి పరిణామం అన్నారు. రాహూల్ గాంధీని పరిణితి చెందిన నాయకులుగా గుర్తించిన ప్రజలు ప్రధాన మంత్రిగా అయనకు పట్టం కట్టడం ఇక లాంఛనమే అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనలో ప్రతీ ఒక్కరూ అభివృద్ధి పథంలో ఉంటారని దానికోసం అహర్నిశలు శ్రమించి కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సేవలు అభినందనీయమని వారి విశేషమైన కృషితో నేడు తెలంగాణాలో ప్రభుత్వం ఏర్పడిందని,కాబట్టి వారి సంక్షేమం కోసం కూడా కాంగ్రెస్ అధిష్టానం దృష్టి పెట్టీ వారికి అండదండలు అందిస్తుందన్నారు. టిపిసిసి జనరల్ సెక్రెటరీ జరిపెట్ జైపాల్ మాట్లాడుతూ ప్రతీ పది సంవత్సరాలకి ప్రభుత్వం మారే ఆనవాయితీని ప్రజలు పాటిస్తున్నారని,ఈసారి ఆ అవకాశం కాంగ్రెస్ పార్టీకే అని అందుకోసం పార్టీ శ్రేణులు కంకణ బద్దులై పని చేయాలని పిలుపు నిచ్చారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం నుండి బూత్ లెవెల్ కన్వీనర్లు, కాంగ్రెస్ నాయకులు,రాజేందర్, జావీద్, తదితరులు పాల్గొన్నారు.



# బహుజన రాజ్యాం కోసం ప్రతి కార్యకర్త సైనికుల పనిచేయాలి

- **చేవెళ్ల పార్లమెంట్ ఇంచార్జి బర్క కృష్ణయాదవ్,చేవెళ్ల అసెంబ్లీ ఇంచార్జీ రాజమహేంద్రవర్మ**

**షాబాద్, విశాలభారతి:** బహుజన రాజ్యాం కోసం ప్రతి కార్యకర్త సైనికుల పనిచేయాలని బీఎస్పీ చేవెళ్ల పార్లమెంట్ ఇంచార్జీ బర్క కృష్ణయాదవ్, చేవెళ్ల ఆసెంబ్లీ ఇంచార్జ్ రాజమహేంద్ర వర్మ పేర్కొన్నారు. గురువారం షాబాద్ మండల కేంద్రంలోని పీఆర్ఆర్ స్టేడియంలో ' కార్యకర్తల సమావేశం నిర్వహించారు. అనంతరం షాబాద్ మండల బీఎస్పీ పార్టీ అధ్యక్షుడిగా కందివనం శ్రీశైలంను కోశాధికారిగా చందును నియమించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు బహుజన రాజ్యాం కోసం ప్రతి కార్యకర్త సైనికుల పనిచేయాలని మాయావతి స్ఫూర్తితో బహుజనులకు రాజ్యాధికారంలో వాటా కల్పించేందుకే బిఎస్పీ పోరాటం చేస్తోందన్నారు. బహుజనులమంతా కలిసి మపనిస్తే మంచి గుర్తుంపు వస్తుందన్నారు.చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి) కర్రె శ్రీశైలం, అసెంబ్లీ అధ్యక్షులు టి. చందు, మండల ఉపాధ్యక్షులు రవికుమార్, కార్యదర్శి మహేదర్, సీనియర్ నాయకులు మున్నూరుకాపు శ్రీనివాస్, పులిగారి సతీష్, బీసీ సేన మండల, అధ్యక్షులు జవాజి రమేష్ యాదవ్, గడమీద నర్సింహులు, జంగయ్య, మల్లేష్, తదితరులున్నారు.

# ప్రభుత్వ భూమిలో అక్రమ కట్టడాలు.

**చోద్యం చూస్తున్న అధికారులు.**

**కొత్తూరు,విశాలభారతి**: ప్రభుత్వభూమినికబ్జాదారుల చెర నుండి కాపాడి వారిపై చర్యలుతీసుకోవాల్సిన అధికారులు చోద్యం చూస్తుండటంతో ఆస్థలంలో ఆక్రమణదారులు ఏకంగా నిర్మాణాలు చేపడుతున్నారని ఎంపీటీసీ కుమారస్వామి గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. నందిగామ మండల కేంద్రశివారులోని సర్వే నెంబర్ 1946లో కొంత ప్రభుత్వ భూమిని కొంత మంది ఆక్రమించుకున్నారని, సర్వే చేసి అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకొని కాపాడాలని ఎన్నోసార్లు రెవిన్యూ అధికారులను కోరామని వారు పట్టించుకోవడం లేదని ఆయన అన్నారు. దీంతో వాటిలో ఏకంగా నిర్మాణాలు చేపడుతున్నారని ,ఇప్పటికైనా విచారణ చేసి అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకొని కాపాడాలని ఆయన కోరారు.






# విజయ్ బిన్నీ 'నా సామిరంగ'ని అందమైన పాటలా చాలా అద్భుతంగా తీశాడు

:కింగ్ నాగార్జున అక్కినేని

కింగ్ నాగార్జున అక్కినేని హోల్సమ్ ఎంటర్‌టైనర్ 'నా సామిరంగ'. ప్రముఖ కొరియోగ్రాఫర్ విజయ్ బిన్ని దర్శకునిగా పరిచయమైన ఈ చిత్రాన్ని శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్‌పై శ్రీనివాస చిట్టూరి హై బడ్జెట్ తో నిర్మించారు. పవన్ కుమార్ సమర్పించారు. నాగార్జునకు జోడిగా అషికా రంగనాథ్ కథానాయికగా నటించిన ఈ చిత్రంలో అల్లరి నరేష్, రాజ్ తరుణ్, మిర్న మీనన్, రుక్సర్ ధిల్లాన్ ఇతర కీలక పాత్రలు పోషించారు. సంక్రాంతి కానుకగా జనవరి 14న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ గా విడుదలైన ఈ చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకులని అలరించి పర్ఫెక్ట్ సంక్రాంతి సినిమాగా బ్లాక్ బస్టర్ విజయాన్ని సాధించింది. ప్రేక్షకులు, అభిమానులు, విమర్శకులు ప్రసంశలు అందుకొని 'సంక్రాంతి కింగ్' గా అలరిస్తోంది. ఈ నేపధ్యంలో తెలుగు ఫిల్మ్ & టీవీ డ్యాన్సర్స్ & డ్యాన్స్ డైరెక్టర్స్ అసోసియేషన్ కంగ్రాట్స్ మీట్ ని నిర్వహించింది. కింగ్ నాగార్జున అక్కినేని, అల్లరి నరేష్ ముఖ్య అతిధులుగా పాల్గొన్న ఈ ఈవెంట్ చాలా గ్రాండ్ గా జరిగింది. ఈ వేడుకలో అసోసియేషన్ తరపున 'నా సామిరంగ' చిత్ర యూనిట్ ని ఘనంగా సత్కరించారు. కంగ్రాట్స్ మీట్ లో కింగ్ నాగార్జున అక్కినేని మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. మీ అందరి చిరునవ్వులు చూస్తుంటే మనసు ఆనందంతో పొంగిపోయింది. విజయ్ తో వర్క్ చేయడం వండర్ ఫుల్ ఎక్స్ పీరియన్స్. మా అందరినీ చాలా జాగ్రత్తగా చూసుకుంటూ కళ్ళు మూసి తెరిచేలోగ చక్కగా సినిమా పూర్తి చేసేశాడు. (నవ్వుతూ) సినిమాని ఒక పాటలా చాలా అందంగా తీశాడు. కొరియోగ్రాఫర్ అనిపించుకున్నాడు. ప్రతి షాట్ ని మంచి ప్లాన్ తో తీర్చిదిద్దాడు. తనకి ఏం కావాలో తెలుసు. సినిమాకి ఎంత కావాలో సరిగ్గా అంతే తీశాడు. మా ఎడిటర్ కి పెద్ద పని పెట్టలేదు. అలా తీయడం అంత ఈజీ కాదు. ఇలా చేయాలంటే నిర్ణయాలు చాలా క్లారిటీగా తీసుకోవాలి. నేను దాదాపు 95 పైగా చిత్రాలు చేశాను. ఇందులో ఇలాంటి చక్కటి క్లారిటీతో వున్న కొద్దిమందిలో విజయ్ ఒకరు. విజయ్ కి ఆల్ ది బెస్ట్. అలాగే డ్యాన్సర్స్ అసోసియేషన్ కి ఆల్ ది బెస్ట్. ఈ వేడుకు రావడం గౌరవంగా భావిస్తున్నాను. అందరికీ ధన్యవాదాలు'' తెలిపారు

# అందాల బొమ్మ ఈ ముద్దుగుమ్మ

మహేష్ బాబు, సుకుమార్ కాంబోలో దాదాపు పదేళ్ల క్రితం వచ్చిన '1 నేనొక్కడినే' సినిమాతో సినిమా ఇండస్ట్రీకి పరిచయం అయిన ముద్దుగుమ్మ కృతి సనన్. ఈ అమ్మడు తెలుగు లో క్రేజీ మూవీతో ఎంట్రీ ఇచ్చినా కూడా కమర్షియల్ గా మాత్రం పెద్దగా సక్సెస్ ను దక్కించుకోలేక పోయింది. హీరోయిన్ గా సౌత్ లో ఆఫర్లు రాని సమయంలో బాలీవుడ్ లో ప్రయత్నాలు చేసింది. అక్కడ అదృష్టం కలిసి వచ్చింది. ఆఫర్లు రావడం తో పాటు హిట్స్ కూడా పడ్డాయి. దాంతో వరుసగా స్టార్ హీరోల సినిమాల్లో ఈ అమ్మడు నటిస్తూ దూసుకు పోతుంది. తాజాగా ఆదిపురుష్ లో జానకి పాత్రతో మెప్పించిన విషయం తెల్సిందే. సినిమాలతో బిజీ బిజీగా ఉండే ఈ అమ్మడు సోషల్ మీడియాలో రెగ్యులర్ గా సందడి చేస్తూనే ఉంటుంది. ఆకట్టుకునే అందం ఈ అమ్మడి సొంతం అంటూ చాలా సార్లు ఈమె షేర్ చేసిన ఫోటోలతో నిరూపితం అయ్యింది. అందమైన ముద్దుగుమ్మ మరోసారి తన అందాలతో మెప్పించింది. ఈ క్యూట్ మినీ డ్రెస్ ను ధరించిన కృతి సనన్ ఫీలింగ్ లైక్ డాల్ అంటూ కామెంట్ పోస్ట్ చేసి షేర్ చేసింది. నిజంగానే బొమ్మ మాదిరిగా చాలా అందంగా ఉందంటూ ఈమెను గురించి నెటిజన్స్ తెగ కామెంట్స్ చేస్తున్నారు. సోషల్ మీడియాలో మరోసారి కృతి సనన్ సందడి చేస్తోంది.



# 'మిస్టర్ బచ్చన్' షూటింగ్ ప్రారంభం



మాస్ మహారాజా రవితేజ, స్టార్ డైరెక్టర్ హరీష్ శంకర్, టాప్ ప్రొడక్షన్ హౌస్ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ మ్యాజికల్ కాంబినేషన్‌లో రూపొందుతున్న క్రేజీ ప్రాజెక్ట్ 'మిస్టర్ బచ్చన్' రెగ్యులర్ షూటింగ్ కొద్ది రోజుల క్రితం ప్రారంభమైయింది. తాజాగా ఒక ఇంట్రెస్టింగ్ షెడ్యూల్ కోసం టీం కరైకుడికి వెళ్ళింది. ఈ షెడ్యూల్‌లో కరైకుడి చుట్టుపక్కల ప్రాంతాల్లో కీలక సన్నివేశాలను చిత్రీకరించనున్నారు. రవితేజ పూర్తిగా డిఫరెంట్ లుక్‌లో కనిపించనున్న ఈ సినిమా ట్యాగ్‌లైన్ 'నామ్ తో సునా హోగా'. ఈ చిత్రంలో రవితేజ సరసన భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్ గా నటిస్తోంది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి వివేక్ కూచిభొట్ల సహ నిర్మాత. పనోరమా స్టూడియోస్, టిసిరీస్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని ప్రజెంట్ చేస్తున్నాయి.

# అయలాన్ ప్రీ రిలీజ్ వేడుక




''నా చిన్నప్పుడు 'కోయి మిల్ గయా' సినిమా చూసి హృతిక్ రోషన్ ఫ్యాన్ అయ్యా. ఇప్పుడీ 'అయలాన్' విడుదల తర్వాత తెలుగు రాష్ట్రాలలో చిన్నపిల్లల అందరూ శివ కార్తికేయన్ గారి అభిమానులు అయిపోతారు. ప్రచార చిత్రాలు బాగున్నాయి. సినిమా బ్లాక్ బస్టర్ హిట్ అవుతుంది'' అని యువ హీరో కార్తికేయ అన్నారు. శివ కార్తికేయన్ హీరోగా నటించిన ఫాంటసీ సైన్స్ ఫిక్షన్ ఫిల్మ్ 'అయలాన్'. రకుల్ ప్రీత్ సింగ్ హీరోయిన్. శుక్రవారం తెలుగులో గంగ ఎంటర్‌టైన్‌మెంట్స్ అధినేత మహేశ్వర్ రెడ్డి విడుదల చేస్తున్నారు. ఈ సందర్భంగా బుధవారం సాయంత్రం హైదరాబాద్ లో ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. స్టేజి మీద ఇద్దరు కార్తికేయలు... శివ కార్తికేయ, కార్తికేయ గుమ్మకొండ సందడి చేశారు. ఇంకా దర్శకులు గోపీచంద్ మలినేని, వశిష్ఠ ముఖ్య అతిథులుగా హాజరు అయ్యారు. వాళ్ల చేతుల మీదుగా బిగ్ టికెట్ ఆవిష్కరించారు. ఈ చిత్రాన్ని కెజెఆర్ స్టూడియోస్ పతాకంపై కోటపాడి జె. రాజేష్ నిర్మించగా... ఆస్కార్ పురస్కార గ్రహీత, లెజెండరీ సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్ మ్యూజిక్ అందించారు. ఆర్. రవికుమార్ దర్శకత్వం వహించారు. యంగ్ హీరో కార్తికేయ మాట్లాడుతూ ''మహేశ్వర్ రెడ్డి గారు 'అయలాన్' ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు రావాలని ఇన్వైట్ చేసినప్పుడు శివకార్తికేయన్ గారిని కలవచ్చని వచ్చేశా. నా పేరు కార్తికేయ... శివ కార్తికేయన్ గారిలా అవ్వాలని అనుకుంటున్నా. నాలాంటి చాలా మంది యాక్టర్లకు ఇన్స్పిరేషన్. బ్యాగ్రౌండ్ లేకుండా ఎవరైనా సాధించవచ్చని నిరూపించిన హీరోల్లో రీసెంట్ స్టార్ శివకార్తికేయన్ గారు. ఆయన సినిమాల్లోకి వచ్చిన తర్వాత తన స్నేహితులను తీసుకొచ్చారు. మనం ఎదుగుతూ మనతో పాటు పదిమందిని పైకి తీసుకు వెళ్లాలని అంటారు. శివ కార్తికేయన్ గారు తన స్నేహితులను కూడా ఉన్నత స్థాయికి తీసుకు వస్తున్నారు. ఆయన రీసెంట్ మూవీ 'మహావీరుడు' నా మోస్ట్ ఫేవరెట్. తమిళంలో ఆయన వరుస విజయాలు అందుకుంటున్నారు. 'వరుణ్ డాక్టర్' నుంచి తెలుగులో డబ్బింగ్ చేస్తూ ఇక్కడ కూడా హిట్స్ అందుకుంటున్నారు. నేను చిన్నప్పుడు 'కోయి మిల్ గయా' చూసినప్పుడు హృతిక్ రోషన్ ఫ్యాన్ అయ్యా. తెలుగు రాష్ట్రాల్లో చిన్నపిల్లలు 'అయలాన్' చూసి శివకార్తికేయన్ గారి ఫ్యాన్స్ అవుతారని ఆశిస్తున్నాను. తెలుగులో కూడా సినిమా పెద్ద హిట్ అవుతుందని ఆశిస్తున్నాను. అందరికీ ఆల్ ది బెస్ట్'' అని అన్నారు.



# ట్రూ లవర్ ఫస్ట్ లుక్ పోస్టర్

మణికందన్, శ్రీ గౌరి ప్రియ, కన్న రవి లీడ్ రోల్స్ లో నటిస్తున్న సినిమా "ట్రూ లవర్". ఈ సినిమాను మిలియన్ డాలర్ స్టూడియోస్, ఎంఆర్ పీ ఎంటర్ టైన్ మెంట్ బ్యానర్స్ పై నజేరత్ పసీలియన్, మగేష్ రాజ్ పసీలియన్, యువరాజ్ గణేషన్ నిర్మించారు. ఓ విభిన్న ప్రేమ కథగా దర్శకుడు ప్రభురామ్ వ్యాస్ రూపొందించారు. ఈ సినిమాకు తెలుగులో మాస్ మూవీ మేకర్స్, మారుతి టీమ్ ప్రొడక్షన్ పై స్టార్ డైరెక్టర్ మారుతి, సక్సెస్ ఫుల్ ప్రొడ్యూసర్ ఎస్ కేఎన్ ప్రెజెంటర్స్ గా వ్యవహరిస్తున్నారు. ఇవాళ "ట్రూ లవర్" సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్ చేశారు. ఈ పోస్టర్ లో గాయాలతో ఉన్న హీరో...ఆలోచిస్తూ ఎమోషనల్ గా కనిపిస్తున్నారు. ప్రేమికుల రోజున ఈ లవర్ ను మర్చిపోకండి అంటూ ఫస్ట్ లుక్ పోస్టర్ పై రాసిన క్యాప్షన్ ఇంట్రెస్టింగ్ గా ఉంది. ఒక ఇంటెన్స్ లవ్ స్టోరిని ఈ సినిమాలో చూపిస్తామనే ప్రామిస్ మేకర్స్ ఇస్తున్నట్లుగా ఫస్ట్ లుక్ పోస్టర్ డిజైన్ చేశారు. త్వరలోనే ట్రూ లవర్ సినిమా రిలీజ్ డేట్ న అఫీషియల్ గా అనౌన్స్ చేయబోతున్నారు.



# చీర కట్టు, పులి గోరు... రష్మిక అదుర్స్

నేషనల్ క్రష్ శ్రీవల్లి వరుసగా సినిమాలు చేస్తూ మరో వైపు కమర్షియల్ యాడ్స్ లో కూడా నటిస్తోంది. తాజాగా ఈ అమ్మడు సోషల్ మీడియా లో చీర కట్టి పులిగోరు మెడలో ధరించిన ఫోటోలతో వైరల్ అవుతోంది. వరుసగా బ్లాక్ బస్టర్ విజయాలను దక్కించుకున్న ఈ అమ్మడు సోషల్ మీడియాలో సందడి చేస్తూనే ఉంది. ఒక బిస్కట్ కమర్షియల్ యాడ్ లో నటిస్తున్న సందర్భంగా రష్మిక మందన్న ఇలా చీర కట్టి అందరి దృష్టిని ఆకర్షించింది. అందమైన రష్మిక మందన్న ఎర్రటి పట్టు చీర ధరించి పులి గోరు మెడలో వేసుకుని చిన్న కళ్లద్దాలు పెట్టి సింపుల్ అండ్ స్వీట్ గా ఉన్న రష్మిక మందన్న చూపు తిప్పుకోనివ్వడం లేదని కామెంట్స్ చేస్తున్నారు. నెట్టింట రష్మిక స్కిన్ షో ఫోటోలు వైరల్ అవుతున్నాయి. అయితే ఈసారి ఇలా చీర కట్టిన ఫోటోలు కూడా వైరల్ అవుతున్నాయి. రష్మిక ఎలాంటి ఫోటోలతో అయినా నెట్టింట సందడి చేస్తుందని దీంతో మళ్లీ నిరూపితం అయ్యిందని అభిమానులు మాట్లాడుకుంటూ ఉన్నారు. యానిమల్ సినిమా హిట్ అవ్వడంతో బాలీవుడ్ నుంచి వరుసగా ఆఫర్లు వస్తున్నట్లుగా తెలుస్తోంది. మరో వైపు పుష్ప 2 సినిమా లో ఈ అమ్మడు నటిస్తోంది. ఇదే సమయంలో రెండు లేడీ ఓరియంటెడ్ పాన్ ఇండియా సినిమాలను ఈ అమ్మడు చేస్తున్న విషయం తెల్సిందే. పుష్ప 2 సినిమా తర్వాత ఈ అమ్మడు మరోసారి పాన్ ఇండియా విజయాన్ని సొంతం చేసుకోవడం ఖాయంగా కనిపిస్తోంది. త్వరలోనే ఈ అమ్మడు మరిన్ని పెద్ద సినిమాలకు ఓకే చెప్పే అవకాశాలు ఉన్నాయని ఇండస్ట్రీ వర్గాల వారు మరియు మీడియా సర్కిల్స్ వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.



# ప్టెన్ మిల్లర్' కథ, యాక్షన్, ఎమోషన్స్ ప్రేక్షకులని గొప్పగా ఆకట్టుకుంటాయి

హీరోయిన్ ప్రియాంక అరుల్ మోహన్

నేషనల్ అవార్డ్ విన్నింగ్ యాక్టర్ ధనుష్ 'కెప్టెన్ మిల్లర్' తమిళంలో ఇప్పటికే 100 కోట్ల వసూళ్ళని దాటింది. జనవరి 26 న ఈ చిత్రం తెలుగు ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఈ సందర్భంగా ఈ చిత్రంలో హీరోయిన్ గా నటించిన ప్రియాంక అరుల్ మోహన్ కెప్టన్ మిల్లర్ విశేషాలని పంచుకున్నారు. నా గత చిత్రాలు 'వరుణ్ డాక్టర్,' 'డాన్' తెలుగు ప్రేక్షకులని విశేషంగా అలరించాయి. ఇప్పుడు కెప్టన్ మిల్లర్ తో తెలుగులోకి రావడం చాలా ఆనందంగా వుంది. దర్శకుడు అరుణ్ మాథేశ్వరన్ సినిమా, పాత్ర గురించి వివరంగా చెప్పారు. బాడీ లాంగ్వేజ్, క్యారెక్టరైజేషన్ విషయంలో దర్శకుడి విజన్ ని ఫాలో అయ్యాం. కథ, నా పాత్ర నచ్చితేనే ఎంచుకుంటాను. 'కెప్టెన్ మిల్లర్' కథ, నా పాత్ర నాకు బాగా నచ్చాయి. దర్శకుడు అరుణ్ మాథేశ్వరన్ మునుపటి చిత్రం నాకు బాగా నచ్చింది. అతను స్పష్టమైన విజన్ ఉన్న సెన్సిబుల్ డైరెక్టర్. ఇంత పెద్ద కాన్వాస్ సినిమాలో భాగం కావడం ఆనందంగా వుంది. తెలుగు ప్రేక్షకులకు ఖచ్చితంగా నచ్చుతుందని భావిస్తున్నాను. కథ, యాక్షన్, ఎమోషన్స్ ప్రేక్షకులని ఆకట్టుకుంటాయి. ' సినిమా చాలా బాగా వస్తోంది. ప్రస్తుతం దాని షూటింగ్‌లో ఉన్నాను. పవన్ కళ్యాణ్ గారి 'ఓజీ' సినిమా చేస్తున్నాను. వారంతా కష్టపడి, అంకితభావంతో పని చేస్తారు. చాలా హంబుల్ గా వుంటారు. నాకు నంబర్ గేమ్ అర్ధం కాదు, దాని గురించి అలోచించను. ఇక్కడ ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేస్తారు. నేను నా పనిని సమర్ధవంతంగా చేయడంపైన మాత్రమే ద్రుష్టి పెడతాను. ప్రస్తుతం షూటింగ్‌లో ఉండటం వలన చూడలేకపోయాను. సంక్రాంతి సందర్భంగా వచ్చిన సినిమాలన్నింటిని చూడటానికి ఆసక్తిగా ఉన్నాను.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.